జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WARANGAL EDITION

వరంగల్ సోమవారం 4 మే 2026 సంపుటి : 16 సంచిక : 91 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35559

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

# అకాల వర్షంతో తీవ్ర నష్టం



## ఉరుములు, మెరుపులతో బీభత్సం

## తడిసిముద్దయిన ధాన్యం, మక్కలు



**వరంగల్**

ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తం గా ఆదివారం గాలివాన బీభత్సం సృష్టించింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం రైతులకు కన్నీళ్లు మిగిల్చింది. ఇన్ని రోజులు కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన పంట ఉత్పత్తులు దెబ్బతిన్నాయి. కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టుకున్న ధాన్యం, మక్కలు తడిసిముద్దయ్యాయి. పిడుగుపాటుకు కురవి మండలంలో ఒకరు, కౌసల్యదేవిపల్లిలో రెండు మేకలు మృతి చెందాయి. గాలి దుమారానికి ఇండ్ల పై కప్పులు లేచిపోయాయి.తెలంగాణ వార్తలు

మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలంలోని శనిగపురం, ఈదులపూసపల్లి, ముడుపుగల్, అయోధ్య, మల్యాల గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం మొత్తం తడిసిపోయింది. గాలి దుమారంతో ఆర్టీసీ బస్టాండ్ ఏరియాలో ని రేకుల షెడ్డులో రేకులు గాలికి ఎగిరిపోయాయి. కేసముద్రం మారెట్ యార్డులో మకజొన్న, ధాన్యం, కల్లాల వద్ద ఆరబోసిన మక్కలు మొత్తం తడిసిముద్దయిపోయాయి తాళ్లపూసపల్లి గ్రామంలో బత్తిని సమ్మయ్య తన వ్యవసాయ భూమి వద్ద కట్టేసుకున్న మూడు కాడెడ్లు పిడుగుపాటుతో మృతిచెందాయి. డో ర్నకల్ మండలంలోని అమ్మపాలెం, ఉయ్యాలవాడ, వెన్నారం, తోడేళ్లగూడెం, ముల్కలపల్లి మన్నెగూడెం, పెరుమాండ్ల సంకీస, గొల్లచర్ల గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది.

బయ్యారం మండలంలోని నారాయణపురం, మిర్యాలపెంట, కంబాలపల్లి గ్రామాల్లో బలంగా వీచిన గాలులకు ఇండ్లపై కప్పు లు లేచిపోయాయి. కల్లాల్లో ఉన్న మక్కలు, ధాన్యం తడిసిపోయాయి. గార్ల మండలంలో ధాన్యం కుప్పలు తడిసిపోయాయి. మరిపెడ మండలంలో కళ్లముందే వరద నీటిలో కొట్టుకుపోతున్న వడ్లను చూసి రైతులు కన్నీరు పెట్టుకున్నారు. - మిగతా8లో

# సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ



ములుగు జిల్లా కేంద్రంలో సేవా లాల్ మహారాజ్ ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి సంబంధించి భూమి పూజ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ,గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు,ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, కమిటీ గౌరవ అధ్యక్షుడు పోరిక గోవింద్ నాయక్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..బంజారా సమాజానికి సేవాలాల్ మహా రాజ్ ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాధాన్యం కలిగిన దైవమని, ఆలయ నిర్మాణం ద్వారా భక్తులకు మరిన్ని సౌకర్యాలు కలుగుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల ఆధ్యాత్మిక,సామాజిక అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు.

# వరంగల్ డిక్లరేషన్ మోసం



### అన్నదాతలకు ద్రోహం చేసిన కాంగ్రెస్

### రెండున్నరేళ్లుగా అమలు కాని హామీలు

### నిరుపయోగంగా రైతు వేదికలు

### రైతులకు అండగా బీఆర్ఎస్

### ప్రజలను డైవర్ట్ చేసేందుకే రైతు మేళా

### మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

### మాజీ ఎమ్మెల్యేలు రాజయ్య, అరూరితో కలిసి రైతు సదస్సు పోస్టర్ల ఆవిష్కరణ

**హనుమకొండ**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఆదివారం హనుమకొండ హంటర్‌రోడ్డులో ఈ నెల 6న నిర్వహించనున్న రైతు సంగ్రామ సదస్సు వేదిక వద్ద మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాస్యం మాట్లాడుతూ 2022 మే 6న ఆర్ట్స్ కళాశాల మైదానానికి కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీని తీసుకొచ్చి రైతు డిక్లరేషన్ పేరుతో అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నదాతలకు ద్రోహం చేసిందన్నారు. ఈ డిక్లరేషన్ ఒట్టి మోసమని, రెండున్నరేండ్లుగా 420 హామీలు, 6 గ్యారంటీల్లో - మిగతా8లో

# కార్మిక హక్కులను అణచివేస్తున్న ప్రభుత్వాలు

**– సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దుండి వీరన్న**

**మరిపెడ,మే3(ప్రజాజ్యోతి)** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాల రాస్తున్నాయని , వాటికి పోరాడి సాధించుకోవాలని సిఐ టీయు జిల్లా ఉపాధ్యక్షులు దండి వీరన్న అన్నారు.ఆదివారం మరిపెడ మండలంలోని ఉల్లెపల్లి లో భవన నిర్మాణం కార్మిక సంఘం సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను రద్దు చేసిందని విమర్శించారు.29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ కిస్కురావడం వలన కోట్లాదిమంది కార్మికులకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విధానాలను కార్మికులు ౦౧ ~ ఉండిపోరాడిసాధించుకోవాలన్నారు.అంతేగాక భవన నిర్మాణ



రంగంలో పనిచేస్తున్న కార్మికుల నిధిని ఇతర సంస్థలకు దారి మళ్లించి కార్మికుల శ్రమలుప్రభుత్వాలుదోచుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.సిఐటియు పోరాటాల వల్ల అనేక రకాలుగా కార్మిక సౌకర్యాల కోసం రావాల్సిన హక్కులను సాధించుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొండ ఉప్పలయ్య,ఉపాధ్యక్షులు జినక సైదులు,సీనియర్ నాయకులు నవిల నెంబర్ వెంకన్న,తదితరులు ఉన్నారు.

**– నూతన కమిటీ ఎన్నిక**

మండలంలోని ఉల్లపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నారు.గ్రామ అధ్యక్షులుగా సంద్ర బిక్షం కార్యదర్శిగా ఎర్ల నారాయణ కోశాధికారిగా ఉల్లోజు వేమన ఉపాధ్యక్షులుగా నవిలే రాంబాబు తదితరులు ఉన్నారు.

# తాగునీటి సమస్యను పట్టించుకోని పాలకవర్గం

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి –నందగిరి వెంకటేశ్వర్లు.**

**బయ్యారం,,మే 3. ప్రజా జ్యోతి** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం వెంకట్రాంపురం గ్రామపంచాయతీలో గత పది రోజులుగా మంచినీటి కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నీటి సమస్యను పరిష్కరించాల్సిన గ్రామపంచాయతీ పాలకవర్గం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నీటి సరఫరాలో ఆదర్శవంతంగా నిలిచిన వెంకట్రాంపురం మంచినీటి పథకం నేడు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటూ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.దీనికి కారణం పంచాయితీ పాలకవర్గం, అధికారుల నిర్లక్ష్యమే అన్నారు.గతంలో రక్షిత





మంచినీటి స్కీములో భాగంగా వెంకట్రాంపురం గ్రామానికి మంజూరైన నిధులతో మంచినీటి బావి పైపులైన్ మోటార్స్ సమకూర్చుకొని ఎలాంటి నీటి కొరత లేకుండా సరఫరా చేయడం జరిగేది.మిషన్ భగీరథ నీరు రాకపోయినా నేడు సమృద్ధిగా నీరు ఉన్న బావిని, మోటార్ పైప్ లైన్స్ ను రిపేర్ చయించకుండా గత 20 రోజులుగా ప్రజల నీటి సమస్యలకు పాలకవర్గం కారణం అయ్యిందని అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మోటార్,పైప్ లైన్స్ ను రిపేర్ చేయించి ఉన్ననీటి వనరులను ఉపయోగించే విధంగా తగిన చర్యలు తీసుకోని నీటి సమస్యను పరిష్కరించాలని నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

# కేసముద్రంలో కన్నులపండువగా ‘హిందూ సమ్మేళనం





**ధర్మ పరిరక్షణకు ఏకం కావాలని పిలుపు..**

**కేసముద్రం,మే 03(ప్రజా జ్యోతి):** శనివారం రాత్రి హరిహర గార్డెన్స్ కేసముద్రం మండల కేంద్రంలో “హిందూ సమ్మేళనం” అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. హిందూ ధర్మ పరిరక్షణ, ఐక్యత మరియు సామాజిక చైతన్యం లక్ష్యంగా జరిగిన ఈ కార్యక్రమానికి వేలాదిగా భక్తులు, హిందూ బంధువులు తరలివచ్చారు.

ధర్మ పరిరక్షణ మన బాధ్యత: శ్రీ పనిభట్ల రాజేశ్వర శాస్త్రి ముఖ్య వక్తగా విచ్చేసిన ఖమ్మం విభాగ్ సహ సంఘచాలక్ శ్రీ పనిభట్ల రాజేశ్వర శాస్త్రి మాట్లాడుతూ.. హిందూ సమాజాన్ని ఏకం చేయడం, సనాతన ధర్మాన్ని ప్రోత్సహించడం నేటి తక్షణ అవసరమని అన్నారు. సామాజిక సామరస్యాన్ని పెంపొందిస్తూ, మన కుటుంబ విలువలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. “మన ధర్మం-మన బాధ్యత” అనే నినాదంతో సమాజం ఎదుర్కొంటున్న ప్రస్తుత సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆయన సూచించారు. మోటివేషనల్ స్పీకర్ సంకేపల్లి కీర్తన రెడ్డి ‘పంచ పరివర్తన’ అంశంపై మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థను కాపాడుకోవడం, ఉమ్మడి భోజనం, సంస్కారవంతమైన విద్య మరియు పెద్దలను గౌరవించే అలవాటును పెంచడం, రాజ్యాంగాన్ని గౌరవించడం, ఓటు హక్కు వినియోగం, చట్టాన్ని పాటించడం మరియు సామాజిక బాధ్యతతో ప్రవర్తించడం ,భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, మాతృభాషను గౌరవించడం మరియు స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం,వ్యక్తిగత మరియు సామాజిక మార్పు ద్వారానే హిందూ సమాజం బలోపేతం అవుతుందని వివరించారు.

సామాజిక సామరస్యమే లక్ష్యం: శ్రీశ్రీశ్రీ వాల్యానంద స్వామిజీ ధర్మ జాగరణ సదస్సు తెలంగాణ ప్రాంత ప్రతినిధి, విశిష్ట అతిథి శ్రీశ్రీశ్రీ వాల్యానంద స్వామిజీ ఆశీర్వచనాలు అందిస్తూ.. సామాజిక సామరస్యం మరియు సాధికారతపై దిశానిర్దేశం చేశారు. ఆధ్యాత్మికతతో కూడిన సాంస్కృతిక జీవనమే హిందూ ధర్మానికి వెన్నెముక అని పేర్కొన్నారు. ఐక్యతే మహాబలం: డాక్టర్ అల్లం రమకేసముద్రం మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ మాట్లాడుతూ.. హిందూ ఐక్యత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అందరం కలిసికట్టుగా ధర్మం కోసం నిలబడాలని కోరారు. భావి తరాలకు సంస్కృతిని అందిద్దాం: శ్రీ వోలం గోవర్ధనగిరి హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు, ప్రముఖ సామాజికవేత్త శ్రీ వోలం గోవర్ధనగిరి మాట్లాడుతూ.. మన పూర్వీకులు అందించిన సంస్కృతి, సంప్రదాయాలను భావి తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సమ్మేళనం విజయవంతం కావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ సమన్వయకర్త తుంపిల్ల శ్రీనివాస్ , మానుకోట జిల్లా కార్యవాహ్ పింగిళి శ్రీనివాస్, వెలిశాల సవీన్ ,మున్సిపల్ కౌన్సిలర్లు దారవత్ కిషోర్, వేముల భారతి, రావుల వినయ్, తరాల వీరేష్, దూడపాక కృష్ణ, బానోత్ వెంకన్న ,వోలం బుచ్చి లింగం, వోలం రాజు, వోమ సంతోష్, గుంజ శ్రీనివాస్, కంచు సురేందర్, వోలం వీరభద్రరావు, తోనుపునురి భాస్కర్ ,వోలం శ్రీనివాస్, లెన్కలపల్లి శ్రీనివాస్ ,వోలం సతీష్, చిల్లంచర్ల సతీష్, ఉప్పునూతల రమేష్, , బచ్చు లక్ష్మీనారాయణ ,బొద్దుల సతీష్, రుద్ర శ్రీకాంత్, సామల రమేష్, చందా గోపి, శరణ్య రాజు చింతనూరి సతీష్, బొద్దుల సురేందర్ , రాపాక కుమార స్వామి ,మైసా రోహిత్ మంగా వెంకన్న , అల్లం నిరంజన్ , పింగిలి రాజేందర్ మండలంలోని పలువురు ప్రముఖులు, వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఈ సమ్మేళనాన్ని జయప్రదం చేశారు.

## కారు,బైక్ ఢీ వ్యక్తి మృతి.



**బయ్యారం,,మే 3. ప్రజా జ్యోతి** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని సంతులాల్ పోడు తండాకు చెందిన గుగులోత్ సందీప్ రోడ్డు ప్రమాదంలో ఆదివారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు సంతులాల్ పోడు తండ నుండి గంధంపల్లి వెళుతున్న క్రమంలో గంధంపల్లి బస్టాండ్ సెంటర్ సమీపంలో సందీప్ తన స్కూటీ మీద వెళ్తున్న క్రమంలో వెనుకనుండి మహబూబాబాద్ నుండి ఇల్లందు వెళుతున్న కారు,టూవీలర్ వాహనాన్ని బలంగా ఢీ కొట్టడంతో సందీప్ కు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృత్యువాత పడినట్లు తెలిపారు.దీనిపై ఎస్ఐ ప్రశాంత్ బాబు వివరణ కోరగా స్కూటీ పై వెళ్తున్న వ్యక్తిని వెనకనే వస్తున్న కారు బలంగా ఢీకొనడంతో మృతి చెందినట్లు తెలిపారు.మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు. దీనితో సంతులాల్ పోడు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.తమ కుమారుడు అకాలమరణంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నేరుగా విలపించారు.

## సోలార్ సిస్టం ఏర్పాటు చేసుకొని సబ్సిడీ పొందాలి

మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ గణపురం ప్రజాజ్యోతి మే 03 సోలార్ సిస్టం ఏర్పాటు చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ పొందాలని భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఘనపురం మండల కేంద్రంలో మొట్టమొదటిసారి ఎస్ 2 ఎం గ్రీన్ ఎనర్జీ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో ఒల్లాల రాజు గౌడ్ నివాసంలో సోలార్ త్రీ కిలో వాట్స్ అప్ ఇన్స్టాలేషన్ చేయగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 3 కిలో వాట్స్ నుండి 10 కిలో వాట్స్ వరకు 78 వేల సబ్సిడీ ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సందర్భంగా సోలార్ మేనేజింగ్ డైరెక్టర్ తడక శ్రీధర్ గౌడ్ డైరెక్టర్ దాశరధి ఒల్లాల సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి సమస్య తీర్చేందుకు నూతన బావికి శంకుస్థాపన

**బయ్యారం మే3. ప్రజా జ్యోతి** కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపేట కుంట నందు గ్రామ ప్రజల త్రాగునీటి కొరతను తీర్చుటకు సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ నూతన బావిని తవ్వించడానికి ఆదివారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కొత్తపేట ఉపసర్పంచ్ రావి వీరభద్రరావు,వార్డు మెంబర్లు చల్లా సురేష్,బొమ్మ కంటి రాంబాబు,భూక్య శ్రీను,ఈసం స్వరూప,గుగులోతు బుజ్జి, పెండ్యాల శివయ్య,వడ్లమూడి కోటేశ్వరరావు,కారు బూతుల రామ్మూర్తి,పెండ్యాల శ్రీనివాసరావు, బుర్ర దుర్గారావు,అవిరినేని వెంకటేశ్వరరావు,దేవినేని వెంకట రామారావు,పుల్లూరి బాలరాజు,బత్తిని సారవయ్య,పేరెల్లి నరసయ్య, శ్రీను, రంగు రాందాస్, దేశిని రాంబాబు, ఇంత నూరి భాస్కర్, కన్నె కంటి రామాచారి,మండవ జగన్మోహన్రావు, బానోత్ రాజు,చల్లా రాజు,ధారా రఘుపతి, వడ్డే ఉదయ్,గుడిగంటి శివాజీ, కొమెర దుర్గ,పుల్లూరి ప్రశాంత్, పెనుగొండ పుల్లయ్య,కెక్కెర్ల రాజయ్య, ముక్కామల శేషగిరిరావు,బంగారు రాజేశ్వరి,పసుపులేటి సతీష్,భూక్య కిషన్,సంగ్య,తలారి భాను తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు బూర్గుల కృష్ణ.



**కురవి,మే,03,(ప్రజాజ్యోతి),** కురవి మండలంలోని అయ్యగారు పెల్లి గ్రామనికి చెందిన లాయర్ దూదిమట్ల మహేందర్ వారి కూతురు,కుమారడు దూదిమట్ల యసశ్రీ,హృతిక్ కుమార్ ల నూతన పుష్పాలంకరణ,పంచ కట్టు వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బూర్గుల కృష్ణ,కొరివి మండల రిపోర్టర్ గండమాల రోషయ్య అక్షింతలు వేసి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దీవించినారు.

## ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం



**తొర్రూరు, మే 3 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం తొర్రూరు డిపో శాఖ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని రోడ్లు భవనాలశాఖ విశ్రాంతిభవనంలో ఆదివారం జరిగిన ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం సమావేశంలో తొర్రూర్ డిపో నూతన కార్యవర్గాన్ని వరంగల్ రీజియన్ అధ్యక్షుడు గూడెల్లి దేవేందర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీ జి ఎస్ ఆర్ టి సి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం తొర్రూరు డిపో శాఖ నూతన కార్యవర్గానికి అధ్యక్షునిగా ధర్మారపు దర్గయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బి నరసింహ, ఉపాధ్యక్షులుగా ఎస్ పద్మ, బి మమత, డి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా ఎం రమణ, సహాయ కార్యదర్శులుగా ఎం సురేష్ , జె భానుప్రసాద్, ఎ మల్లయ్య, కోశాధికారిగా ఐ కిరణ్, చైర్మన్లుగా జి యాకయ్య, సిహెచ్ వెంకన్న, ప్రచార కార్యదర్శులుగా జి నర్సయ్య, పి కిరణ్ ,జి రేవంత్, ముఖ్య సలహాదారులుగా సంజీవ , టీ,రవీందర్, జె రమేష్, జె యాదగిరి, పి నర్సయ్య, సహాయ కార్యదర్శిలుగా జి శ్రీనివాస్, సి హెచ్ ఆర్ చందర్, గ్యారేజీ కార్యదర్శులుగా జె కిరణ్ , సుమన్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## పిడుగు పాటుతో మూడు కాడెడ్లు మృతి

**రూ. 5 లక్షలు నష్ట పోయిన రైతు**



**కేసముద్రం, మే 3 (ప్రజాజ్యోతి):** అకాల వర్షం కారణంగా పిడుగులు పడి ఓ రైతుకు చెందిన మూడు కాడెడ్లు మృతి చెందగా సుమారు రూ. 5 లక్షల వరకు నష్టం వాటిల్లిన సంఘటన ఆదివారం కేసముద్రం మండలం తాల్లపుసపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. రైతు బత్యం సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం. తల్లపుసపల్లి గ్రామంలో ఇంటి వద్ద స్థలం లేకపోవడంతో గ్రామ శివారు వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రక్కన ఉన్న తన వ్యవసాయ భూమిలోని చెట్టు వద్ద బర్రె తో పాటు 3 కాడెడ్లను కట్టి వేసాను. అకారణంగా వచ్చిన వర్షంతో పిడుగులు చెట్టు పై పడగా చెట్టుకు కట్టిన 3 కాడెడ్ల మృతి చెందాయని, బర్రె మాత్రం బతికిందని ఆవేదన వ్యక్తం చేశాడు. మృతి చెందిన కాడెడ్ల సుమారుగా రూ. 5 లక్షల వరకు ఉంటుందని, వాటితోనే నా కుటుంబం వ్యవసాయం చేసుకుంటున్నామని రోదిస్తూ తెలిపాడు. జీవన దారం అయిన ఎడ్లు మృతి చెందడంతో వ్యవసాయం ఎలా చేసుకోవాలో తెలియడం లేదని, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఆదుకోవాలని ఈసందర్భంగా సమ్మయ్య వేడుకున్నాడు.

## గోవులను అక్రమంగా రవాణా చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు.

**ఎస్సై ప్రశాంత్ బాబు.**



**బయ్యారం,మే 3. ప్రజా జ్యోతి** గోవులను అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్సై ప్రశాంత్ బాబు ఆదివారం తెలిపారు.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరిష ఆదేశాల మేరకు ఇల్లందు మహబూబాబాద్ ప్రధాన రహదారి నామాలపాడులో వాహన తనిఖీ చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎవరైనా అక్రమంగా గోవులను అక్రమ రవాణా చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని వాహనాన్ని సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కాజామైనుద్దీన్,పాపారావు,సుబ్రహ్మణ్యం,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మే 6న జరిగే రైతు సంగ్రామ సదస్సును విజయవంతం చేయండి

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట మే 3 (ప్రజా జ్యోతి)** నర్సంపేట రైతు సదస్సు పోస్టర్ ను ఆవిష్కరించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఉదయం 8 గంటలకు సభాప్రంగణంకు చేరుకోవాలి,పార్టీ ప్రతినిధులు,రైతులతో ఈ సదస్సును నిర్వహిస్తారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ హనుమకొండ హంటర్ రోడ్డులో మే 6న బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నా రైతు సదసుకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు.కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ పేట్టి రైతులకు అనేక హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను మోసం చేసింది.రైతు భరోసా,రైతు రుణమాఫీ,బోనస్,ధాన్యశ్రీ కొనుగోలు ఇలా అనేకరకాలైన హామీలతో రైతులను మోసం చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతులకు యూరియా కష్టాలు కరెంటు కష్టాలు సాగునీటి కష్టాలు ధాన్యం కొనుగోలు కష్టాలు అనేక రకాలుగా రైతులను కాంగ్రెస్ పార్టీ కష్టాలపాలు చేసింది.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు,6గ్యారంటీలతో రైతులను,రైతుకూలీలను,మహిళలను,యువకులను,వృద్ధులను నమ్మించి మోసం చేసింది. నాటి కెసిఆర్ పాలనలో రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేసింది. నేడు కాంగ్రెస్ పార్టీ రైతులను కష్టాలపాలు చేసింది ప్రతిపక్షాల సమావేశాలకు పోటీగా అధికార పార్టీ సమావేశాలు పెట్టి,బిఆర్ఎస్ పార్టీ గొంతునొక్కలని చూస్తున్నాడు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్



రాష్ట్ర డైరెక్టర్,ఒడిసిఎంస్ ఛైర్మెన్,నియోజకవర్గ కో ఆర్డినేటర్,రాష్ట్ర ఖనిజా జాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్,బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు,మండల పార్టీ కన్వీనర్,మాజీ జడ్పీటీసీ మాజీ ఎంపీపీ,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి,రూరల్ పార్టీ ప్రధాన కార్యదర్శి,క్లస్టర్ బాధ్యులు,కాన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,పట్టణ పార్టీ బాధ్యులు, సర్పంచులు,ముఖ్యనాయకులు,మహిళా నాయకురాలు,వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి దుక్కులతో ప్రయోజనాలెన్నో
# కొడకండ్ల మండల వ్యవసాయ అధికారి విజయ్ రెడ్డి

**కొడకండ్ల మే 03 (ప్రజాజ్యోతి) :** వేసవి కాలంలో పొలాలను వేసవి దుక్కులు దున్నటం రైతులకు అనేక విధాలుగా లాభదాయకం అని కొడకండ్ల మండల వ్యవసాయ అధికారి విజయ్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా ఖరీఫ్ సీజన్‌కు ముందుగా ఈ దుక్కులు వేయడం వల్ల భూమి సారవంతం పెరగడంతో పాటు, పంటల దిగుబడులు గణనీయంగా మెరుగుపడతాయని, ఎండాకాలంలో అధిక ఉష్ణోగ్రతలు ఉండటం వల్ల నేలలో దాగి ఉన్న చీడపీడలు, పురుగుల గుడ్లు, కలుపు మొక్కల విత్తనాలు నశిస్తాయని, ఈ ప్రక్రియను సహజ శుద్ధి విధానంగా కూడా జరుగుతుందన్నారు.

**: వేసవి దుక్కుల వల్ల నేల పొరలు తిరగబడతాయని. దీని ద్వారా గాలి ప్రసరణ మెరుగుపడుతుంది. గాలి సరిగా ప్రవేశించడం వల్ల మొక్కల వేర్లు బలంగా పెరుగుతాయని. అదేవిధంగా నేలలోని సూక్ష్మజీవుల కార్యకలాపాలు పెరిగి, పంటలకు అవసరమైన పోషకాలు అందుబాటులోకి వస్తాయని. నేల గట్టిపడకుండా మెత్తబడుతుందని, దీని వల్ల విత్తనాల మొలకలు సులభంగా ఏర్పడతాయని తెలిపారు.**

**తేమ నిల్వ సామర్థ్యం పెరుగుదల: వేసవి దుక్కులు వేయడం వల్ల వర్షాకాలంలో పడే నీరు నేలలోకి సులభంగా చొరబడి, నేలలో నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, పంటలకు అవసరమైన తేమ ఎక్కువకాలం అందుబాటులో ఉంటుందని, దీని వల్ల నీటి వినియోగం తగ్గి, ఎండకాల ప్రభావం తగ్గుతుందని తెలిపారు.**

**కలుపు మొక్కల నియంత్రణ: పొలంలో పెరిగే కలుపు మొక్కలు పంటలకు పోటీగా పోషకాలు, నీరు, కాంతి తీసుకుంటాయని, వేసవి దుక్కులు వేయడం వల్ల ఈ కలుపు మొక్కలు నేలలోనే పూడిపోతాయి లేదా ఎండిపోతాయని, దీని వల్ల తదుపరి సీజన్‌లో కలుపు మొక్కల సమస్య గణనీయంగా తగ్గుతుందని తెలిపారు.** చీడపీడల నివారణ: వేసవి కాలంలో నేలను దున్నడం ద్వారా మట్టిలో దాగి ఉన్న పురుగుల గుడ్లు, లార్వాలు పైకి వచ్చి ఎండ వేడికి గురై నశిస్తాయని, పంటలకు హానికరమైన ఫంగస్, బ్యాక్టీరియా ప్రభావం కూడా తగ్గుతుందని, దీని వల్ల రసాయన మందుల అవసరం కొంతవరకు తగ్గుతుందని తెలిపారు.

సేంద్రియ పదార్థాల కలయిక: పంట కోత తరువాత పొలంలో మిగిలే అవశేషాలు వేసవి దుక్కుల సమయంలో నేలలో కలిసిపోతాయని, ఇవి క్రమంగా కుళ్ళి సేంద్రియ ఎరువులుగా మారి నేల సారాన్ని పెంచుతాయని, పచ్చి ఎరువులు వేసి దుక్కులు వేస్తే మరింత మంచి ఫలితాలు పొందవచ్చని తెలిపారు. నీటి సంరక్షణ మరియు నేల క్షయం నివారణ : వేసవి దుక్కులు వేయడం వల్ల వర్షపు నీరు నేలలోకి చొరబడి నిల్వ అవుతుందని, ఇది భూగర్భ జలాలను పెంచడంలో సహాయపడుతుందని, అలాగే నేల క్షయం తగ్గి, పై పొర నిల్వ ఉంటుందని తెలిపారు.

దిగుబడుల పెరుగుదల: పై అన్ని ప్రయోజనాల వల్ల పంటలు ఆరోగ్యంగా పెరిగి, దిగుబడులు మెరుగుపడతాయని, రైతులు



ఖర్చులను తగ్గించుకుని, లాభాలను పెంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

రైతులకు సూచనలు:

వేసవి కాలంలో కనీసం 1-2 సార్లు దుక్కులు వేయాలని, మే నెలలో లోతుగా దున్నడం ఉత్తమం అని, పచ్చి ఎరువులు లేదా పంట అవశేషాలు నేలలో కలపాలని, వర్షాలు పడకముందే దుక్కులు పూర్తి చేయాలని, నీటి నిల్వ కోసం నేలను సమంగా చేయాలని సూచించారు.

# ప్రభుత్వ భూములపై భారీ కబ్జాలు రెవిన్యూ శాఖ మౌనం ఎందుకు

కోట్ల విలువైన స్థలాల్లో అక్రమ నిర్మాణాలు -- బాధ్యత ఎవరిది

**ఏటూరునాగారం, మే 03 (ప్రజా జ్యోతి)**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములపై జరుగుతున్న అక్రమ కబ్జాలు రోజు రోజుకీ పెరుగుతుండగా, వాటిని అరికట్టాల్సిన రెవిన్యూ శాఖ నిర్లక్ష్యం తీవ్ర విమర్శలకు గురవుతోంది. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలు ఏటూరునాగారం మండలంలో ఆక్రమణకు గురవుతున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని చెరువులు. శిఖం భూములు .తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం వెనుక భాగంలో ఉన్న ఎకరాల కొద్దీ ప్రభుత్వ భూములను కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి భవన నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల కళ్లముందే ఈ వ్యవహారం జరుగుతున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఏటూరునాగారం మండలంలో నామమాత్రంగా నోటీసులు పంపించి చేతులు దులుపుకుంటున్నారని, ఉన్నత అధికారుల ఒత్తిడి మేరకు అక్కడక్కడ చిక్క భూములు



కులగొడుతునారు. అధికారులు దగ్గర ఉండి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని విమర్శలున్నాయి.ముఖ్యంగా ఏటూరునాగారం మండలంలోని ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు జరుగుతున్నా రెవిన్యూ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇట్టి భూగబ్జా బాగోతం వెనుక కొంతమంది ప్రభుత్వ ఉద్యోగుల హస్తం ఉన్నట్లు బహిర్గతంగా విమర్శలు వెలువెత్తుతున్నాయి.అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలి కబ్జా చేసిన భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై విచారణ




జరపాలి ప్రజా సంఘాల నాయకులు హెచ్చరిస్తూ, “ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించకపోతే దశలవారీగా ఆందోళనలు చేపడతాం” అని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా స్పందన అవసరం ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ నుంచి రాష్ట్ర స్థాయి అధికారుల వరకు వెంటనే స్పందించి విచారణ జరిపి, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో ఇటువంటి కబ్జాలు మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం యంత్రాంగం వెంటనే రంగంలోకి దిగి సమస్యను పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# బీసీ రిజర్వేషన్ల పై కేంద్ర ప్రభుత్వ తీరుమారి జ్ఞానోదయం కలగాలని శ్రీ వారి మెట్ల మార్గంలో దర్శనం

వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**నర్సంపేట మే 3 (ప్రజా జ్యోతి)** తిరుమల తిరుపతి కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల ఏడు కొండల పైన కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ లు దిగు తిరుపతి నుండి శ్రీ వారి 3550 మెట్ల ద్వారా నడచి వెళ్లి శ్రీ వారిని దర్శనం చేసుకోవడం జరిగిందని అందులో భాగంగా మెట్లు ఎక్కుతున్న క్రమంలో మార్గ మధ్యలో మోకాళ్ల పర్వతం వద్ద మోకాళ్ల పై కూడా మొక్కు కోవడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీ ల దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించేలా కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని శ్రీ వారి మెట్ల మార్గం నుండి నడుచుకుంటూ వెళ్లి ఆ ఏడు కొండల పైన కొలువై ఉన్న శ్రీనివాసుడిని దర్శనం చేసుకోవడం జరిగిందని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న దేశ వ్యాప్తంగా ఓబీసీ లకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు దక్కాలని అనునిత్యం అలుపెరుగని పోరాటం చేస్తున్నాడని కావున ఆ శ్రీనివాసుడిని ఆశీస్సులతో ఈ శ్రీనివాసుడి కలనెరవేరి ఎన్నో ఏళ్లుగా రిజర్వేషన్ల కోసం పోరాటాలు చేస్తున్న బీసీ కులాల రిజర్వేషన్ల కల నెరవేరాలని ఆ ఏడు కొండల వెంకటేశ్వర స్వామిని వేడుకోవడం తో పాటు మోకాళ్ల పర్వతం దగ్గర మోకాళ్ల పై మెట్లు ఎక్కి కూడా వేడుకోవడం జరిగిందని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జన గణన లో భాగంగా కుల గణన చేసి దేశంలో ఎవరి జనాభా లెక్కల ప్రకారం వారికి ఎలా రిజర్వేషన్లు ఉన్నాయో ఓబీసీ లకు కూడా రిజర్వేషన్లను అమలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వ తీరుమారేలా ఆ ఏడుకొండల వాడు జ్ఞానోదయం కల్పించాలని విన్నవించుకోవడం జరిగిందని డ్యాగల శ్రీనివాస్ తెలిపారు.



## సీజన్-2 టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ఏటూరునాగారం మే 03 ప్రజా జ్యోతి**



ఏటూరునాగారం మండలంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న ఎస్‌పీఎల్ సీజన్-2 టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు యువతలో ఐక్యత భావాన్ని పెంపొందించడమే కాకుండా శారీరక దృఢత్వాన్ని కూడా పెంచుతాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని యువతకు సూచించారు. ఇటువంటి క్రీడా పోటీలు గ్రామీణ యువతలో ప్రతిభను వెలికితీసే వేదికలుగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా సెక్రటరీ ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, మండల యూత్ ఉపాధ్యక్షులు సయ్యద్ ముస్తఫా, పోలబోయిన గోపాల్, కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో నీట్ పరీక్షలు : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, మే 03 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో నిర్వహించిన నీట్ పరీక్ష ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో జరిగిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఆదివారం జిల్లాలో నీట్ పరీక్ష జరుగుతున్న ఏబీవీ డిగ్రీ కాలేజ్,



పెంబర్తిలోని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాల కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. బయోమెట్రిక్ వినియోగించిన విధానాన్ని పరిశీలించి పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరు అయ్యారు ,గైర్హాజరు శాతం వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు విద్యార్థులకు ఎటువంటి అంతరాయం, సమస్యలు ఉత్పన్నం కలుగకుండా ఇన్విజిలేటర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాల నిఘాతోపాటు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్ష పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇతరులను పరీక్షా కేంద్రాలలోకి అనుమతించకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, ఇతర పోలీసు అధికారులు, నీట్ , ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇటుకాలపల్లి లో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి.

మక్కల కొనుగోలు కేంద్రాలు పెంచాలి.మండల పార్టీ డిమాండ్.

**నర్సంపేట మే 3 (ప్రజా జ్యోతి)** నర్సంపేట రూరల్ మండలంలోని ఆకుల తండా గ్రామంలో రైతులు ఆరబోసిన మక్కలను బిఆర్ఎస్ మండల నాయకులు పరిశీలించారు.ఈ సమావేశం లో మండల కన్వీనర్ కొమళ్ల గోపాల్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహ రాములు



మాట్లాడుతు గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారం తో మాజీ ఎం.ఎల్.ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గం లో 42 కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేసి రైతులకు మక్కల కొనుగోలు లో ఇబ్బంది లేకుండ చూసుకున్నారని తెలిపారు.ప్రస్తుతం నియోజకవర్గం మొత్తం లో కేవలం 6 కేంద్రాలను మాత్రమే ఏర్పాటు చేసి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుంది అని విమర్శించారు.వెంటనే ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాలను పెంచాలని డిమాండ్ చేశారు.ఇటుకాలపల్లి సమీప గ్రామంలో చాలా పెద్ద ఎత్తున రైతులు మక్కలు సాగు చేశారని ఇటుకాలపల్లి లో మక్కలు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జిలు కోడారి రవి,మోటూరి రవి,భూక్య వీరన్న,సర్పంచ్ కూకట్ల రవి,వళ్ళల కర్ణకార్, భూక్య వీరు నాయక్ విద్యా కమిటీ మాజీ చైర్మన్ తాళ్ల పెల్లి అశోక్,రావవరం గ్రామ పార్టీ అధ్యక్షులు జీనుకల విజేందర్,నాయకులు బొడిగె వినయ్,లకిడే రాజేశ్వరరావు,దోనికల కుమార్,పాసికంటి శంకర్ లింగం,మండల రాజమౌళి,వాడికారి గోపాల్, ఉప్పునూతల విరాచారి , బోయిని సమ్మలు మూడు బిఖ్య,కర్ధూరి హరీష్,మాజీ ఉపసర్పంచ్ జమాల్ల చంద్రమౌళి,ఊరటి శీను,అజయ్ బాబు,పిట్టల సురేందర్,దేశిని రవి,పుల్లేరావు సాంబయ్య,గజ్జి మహేష్,గజ్జి బాబు,రతపురం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ప్లేట్స్ లో వేడివేడి భోజనం ఎన్నో అనారోగ్య సమస్యలకు మూలం

ప్లాస్టిక్ రహిత వివాహ విందు



**నర్సంపేట మే 3 (ప్రజా జ్యోతి)** నర్సంపేట పట్టణం లోని ఒక ఫంక్షన్ హాల్ లో బాంజిపేట కు చెందిన వాస్తవ్యులు ఐరెడ్డి శ్రీనివాసరెడ్డి కుమారుడి రిసెప్షన్ వేడుకలకు వచ్చిన అతిథులకు ప్లాస్టిక్ రహిత విస్తారాకు ప్లేట్స్ లో విందు ఏర్పాటు చేయడం జరిగింది.

వచ్చిన అతిథులు మాట్లాడుతూ,పేపర్ ప్లాస్టిక్ ప్లేట్స్ లో కాకుండా విస్తారాకు ప్లేట్స్ లో విందు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.

ప్లాస్టిక్ ప్లేట్స్ లో వేడి వేడి భోజనం ఎన్నో అనారోగ్య సమస్యలతో పాటు క్యాన్సర్ వ్యాధికి దారి తీస్తుందన్నారు.పర్యావరణ వేత్త ఎర్రబోయిన రాజశేఖర్ మాట్లాడుతూ,దయచేసి ప్రజలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లో వేడివేడి ఆహారం ఉపయోగించవద్దన్నారు.

స్టీల్,మట్టి పాత్రలు,విస్తారాకు, రాగి,సిరామిక్ వస్తువులను వాడుతూ మీ ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు.

# దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ఆదిమా తెగలకు ప్రత్యేక మత రిలీజియన్ ఏర్పాటు చేయాలి

**ఆదివాసి జాతీయ అధ్యక్షులు చందా లింగయ్య దొర మాజీ ఎమ్మెల్యే ఖమ్మం.**



**ఏటూరు నాగారం మే 03 ప్రజా జ్యోతి** సమ్మక్క సారలమ్మ సన్నిధి మేడారం లో జాతీయ ఆదివాసి రాజ్యంగా హక్కులు సంస్కృతి పరిరక్షణ సమన్వయ సమితి ఆధ్వర్యంలో మేధావులతో 13 మే 2026 రోజున సుందరయ్య విజ్ఞాన భవనం చిక్కడపల్లి హైదరాబాద్ లో జాతీయ ఆదివాసి రాజ్యాంగ హక్కులు సంస్కృతి పరిరక్షణ కొరకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. దీనిని కరపత్రమును సమ్మక్క సారలమ్మ సన్నిధిలో చందా లింగయ్య దొర సమక్షంలో వివిధ తెగల సంఘాల సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది. ముఖ్య అతిథులుగా చందా లింగయ్య దొర మాట్లాడుతూ భారతదేశవ్యాప్తంగా ఉన్న ఆదిమ తెగలు ఒక ప్రత్యేక మత సంస్కృతిని కలిగి ఉన్నాయి. విభిన్న కట్టుబాట్లు ఆచార వ్యవహారాలు కలిగి ఉన్నారు. ఇది హిందూ సంస్కృతికి వైవిధ్యమైనటువంటి విధానము. అందుకే ప్రస్తుతం జరిగే జనగనన సర్వేలలో మాకు ప్రత్యేకమైన మత రిలీజియన్ ఏర్పాటు చేయాలని దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ఆదిమ తెగలు డిమాండ్ చేస్తున్నాయి. మా తెగలకు హిందూ సంస్కృతితో ఎలాంటి సంబంధం లేదు. మా యొక్క పూర్వీకులను కొలుచుకునేదే మా దేవత ఆరాధన. అందుకే మా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఆదిమ తెగలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కాలం ఏర్పాటు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము. భారతదేశంలో ఆదిమా తెగలు సుమారుగా 12 లక్షలు నివసిస్తున్నారు. ఇప్పటివరకు వారికి ప్రత్యేక రిలీజియన్ ఏర్పాటు చెయ్యలేదు. ప్రస్తుతం జరిగే జనగణలలో మా తెగకు ప్రత్యేక రిలీజియన్ ఏర్పాటు చేయాలని మేము దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేయటానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నాం. రాష్ట్రంలో ఆదివాసి తెగలు మాట్లాడే ఆదిమా భాషలను భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము. సాదా బైనా మా పేరుతో తెలంగాణ రాష్ట్రంలోని 18 లక్షల ఎకరాలకు ప్రక్షాళన చేస్తున్నారు. ఇందులో ఎనిమిదవ కాలంలో 5వ షెడ్యూల్ ప్రాంతంలో మినహాయింపు ఉన్నది. కానీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అందుకే సాదా బైనామా పేరుతో ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజనేతరులకు భూమిపై హక్కు కల్పించే విధానాన్ని మేము వ్యతిరేకిస్తున్నాము. దీనికి సంబంధించిన జీవో ఎంఎస్ నెంబర్ 76 ను వెంటనే రద్దు చేయాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో పొడుగు శ్రీనాథ్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్, పాయం సత్యనారాయణ రాష్ట్ర కన్వీనర్, మడవి నర్సింగారావు తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, వట్టం ఉపేందర్ తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు, రమణాల లక్ష్మయ్య తుడుందెబ్బ జాతీయ కన్వీనర్, పొదెం కృష్ణ ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, కుర్శింగ మొతిరామ్ , మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య, వజ్జ నరసింహారావు గిరిజన అభ్యుదయ సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్, వట్టం కన్నయ్య తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి, చింత కృష్ణ తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి, వర్ష శ్రీను తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి, చందా మహేష్ తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు, దుగ్గారపు వీరభద్రం తుడుందెబ్బ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు, సమ్మక్క పూజారులు సిద్ధబోయిన సురేందర్, సిద్ధబోయిన స్వామి, చందా గణేష్,కొమరం శ్రీను గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా కార్యదర్శి, మన్య సీమ పరిరక్షణ సమితి మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, మన్య సీమ జిల్లా ఉపాధ్యక్షులు ఆక తిరుమల రావు,చర్ప రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

**గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి**

**మంత్రి ధనసరి అనసూయ డాక్టర్ సీతక్క**



**ఏటూరునాగారశీ మే 03 ప్రజా జ్యోతి** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం శంకరాజుపల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు నూతనోత్సాహం లభించింది. గ్రామీణ అభివృద్ధి, పంచాయితీ రాజ్ ఓ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) గ్రామంలో రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన రామాలయం దేవస్థానం కాంపౌండ్ వాల్‌ను రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆమె పేర్కొన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ నాయకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ములుగులో ఘనంగా బిఆర్ఎస్



## జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**ములుగు మే03 (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో సామాజిక విశ్లేషకుడు కుమార్ పాడ్య ఆధ్వర్యంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహా రావు లక్ష్మణ్ బాబు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరపడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ సెక్రటరీ పోరిక పోమా నాయక్ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాకులమర్రి లక్ష్మీనరసింహారావు లక్ష్మణ్ బాబు మచ్చలేని మనిషిగా ములుగు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా,ఆపద ఉన్నచోట దేవుడు వలె ప్రత్యక్షమై ఎన్నో కుటుంబాలను ఆదుకున్న వ్యక్తిగా,శక్తిగా ఉంటాడని అన్నారు. లక్ష్మణ్ బాబు ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో ఆహ్లాదకరమైన జీవితాన్ని గడపాలని రానున్న కాలంలో ములుగు ప్రజలకు ఆయన సేవలు అవసరమని ఆ దిశగా వారి ప్రయాణం ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ముంజాల బిక్షపతి గౌడ్, పోరిక కిషోర్,నవీన్,అజ్మీర వినోద్,ముకుందం,రాజు, బొంద్యాలు యాదవ్,అశోక్ బాబు,తరణ్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**శింగిరికొండ మాధవశంకర్ గుప్త**

**నర్సంపేట డివిజన్ అధ్యక్షులు**



**నర్సంపేట మే 3 (ప్రజా జ్యోతి)** నర్సంపేట పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం శుభ కార్య వేదిక యందు హిందూ ధర్మ సమ్మేళనం విజయవంతం చేయాలని ఏకమైన ఆర్యవైశ్యులు ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ సమ్మేళనం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు శింగిరకొండ మాధవశంకర్ మాట్లాడుతూ రేపు 5 మే 2026 సోమవారం రోజున సాయంత్రం ఐదు గంటల నుండి రెడ్డి శుభకార్య వేదిక ప్రాంగణంలో జరుగు హిందూ ధర్మ సమ్మేళనం విజయోత్సవ సభకు కుల బాంధవులు కుటుంబ సమేతంగా పిల్లలు పెద్దలు మహిళలు చైతన్యవంతులు అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో గుడిమెట్ల ఆశీ ప్రసంగికులు మహదేవ్ పీఠాధిపతులు శ్రీ శ్రీ మహదేవ్ గురూజీ వక్తలు కాచం రమేష్ జర్నలిస్టు ఆర్ వాయిస్ ఫౌండర్ శ్రీమతి నవత లు హిందూ ధర్మ సమ్మేళనం పూర్తి ముఖ్య అంశాలు ప్రసంగాన్ని గోపూజ తులసి మాల పూజా లో పాల్గొని అన్ని కులాల వారు హిందువులుగా ఏకమై ప్రపంచవ్యాప్తంగా మన భారత దేశ హిందూ ధర్మాన్ని చేయి చేయి కలుపుతూ ముక్తకంఠ ధర్మశాస్త్ర పిలుపుతో కాపాడుతూ విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మోతే సమ్మిరెడ్డి మేడవరపు కమలాకర్ రావు, వేములపల్లి సుబ్బారావు, పబ్బ రమేష్,తోట బాల భాస్కర్ గుప్తా సైఫా సురేష్,దొడ్డ రవీందర్, చకిలం కృష్ణమూర్తి, వజినపెల్లి లక్ష్మయ్య, శింగిరికొండ రామ్ రాజ్, వేముల రాజు, రాయపూడి హరికృష్ణ, చకిలం శ్రీకాంత్, మల్యాల వినయ్, పెద్ది సాంబశివుడు, రామకృష్ణ, అనుగం రామకృష్ణ, పబ్బ సుదర్శన్,శ్రీరాం కిరణ్,మల్యాల ప్రవీణ్,ఎన్ వి కృష్ణారావు, బుస ప్రసాద్,బెలిదే సత్యనారాయణ ఆకుల ప్రభాకర్, దోమ కుంట్ల ప్రకాష్, ఇరుకుల మాధవ్, మాధవశెట్టి సాంబయ్య, శ్రీరాం కృష్ణమూర్తి,మంచ్చిల్ల కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు

## ముందుచూపుతో సోక్‌పిట్ నిర్మాణం

**పర్యావరణ పరిరక్షణకు ఏటూరునాగారం పంచాయతీ ముందడుగు**



**ఏటూరునాగారం, మే 03 ప్రజా జ్యోతి** ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీలో పర్యావరణ పరిరక్షణకు వినూత్న చర్యలు చేపట్టారు. గ్రామంలో కాలువల్లో పారే మురికినీరు, వ్యర్థాలు సమీప వాగులోకి వెళ్లకుండా అడ్డుకునేందుకు డ్రైన్ ఎండ్ సోక్‌పిట్‌ల నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య పర్యవేక్షణలో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని 10వ వార్డు సభ్యుడు గంప సాయికిరణ్ గారు తమ వార్డు పరిధిలోని బందెల దొడ్డి వద్ద సోక్‌పిట్ నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామంలోని కాలువల మురుగునీరు నేరుగా వాగులోకి వెళ్లకుండా, సోక్‌పిట్‌ల ద్వారా నేలలోకి ఇంకేలా సాంకేతికంగా ఏర్పాట్లు చేయడం జరిగింది. దీని వల్ల వాగు నీటి కాలుష్యం తగ్గడమే కాకుండా, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా మారనున్నాయి. ఈ చర్యల ద్వారా మురుగు నీటి వల్ల కలిగే దుర్వాసనలు, దోమల సమస్యలు తగ్గి, గ్రామ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడనుంది. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాభివృద్ధికి దోహదపడే ఈ కార్యక్రమం ఆదర్శవంతమైన చర్యగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో వలస ముండయ్య, కందకట్ల రాంమ్మూర్తి, లోటపెటల ముత్తయ్య, దేవరశెట్టి ప్రశాంత్, పడాల ప్రవీణ్, ఆకుల రాంబాబు, ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ సాంబశివరావు తదితరులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా మార్చేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని ప్రజలు కోరుతున్నారు.

# ముజ్జిగ అనిల్ రావుకు "దళిత రత్న" పురస్కారం

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా ప్రదానం**

**ఎలుగూరు రంగంపేట వాసికి దక్కిన రాష్ట్ర స్థాయి గౌరవం**



**సంగెం,మే03(ప్రజాజ్యోతి):** మండలంలోని ఎలుగూరు రంగంపేట గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు ముజ్జిగ అనిల్ రావు రాష్ట్ర స్థాయి "దళిత రత్న అవార్డు" అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ాజ,ాు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని ఆయన ఘనంగా అందుకున్నారు.

**అంబేద్కర్ ఆశయ పథంలో..**

ముజ్జిగ అనిల్ రావు చిన్ననాటి నుంచే సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని,సామాజిక న్యాయం,సమానత్వం మరియు విద్యా ప్రాముఖ్యత పై గ్రామీణ ప్రాంతాల్లో విశేష అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు విద్యా సహాయం,పుస్తకాల పంపిణీ,నిరుపేద కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటు అందించడంలో ఆయన ముందుంటున్నారు.

**సేవలే గుర్తింపుగా..**

యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడం,రాజ్యాంగ హక్కుల పై ప్రజలను చైతన్యపరచడం వంటి కార్యక్రమాల్లో ఆయన చురుగ్గా పాల్గొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషిని గుర్తించి ఈ పురస్కారం అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

**బాధ్యత పెరిగింది:అనిల్ రావు**

ఈ సందర్భంగా అనిల్ రావు మాట్లాడుతూ.."ఈ అవార్డు రావడం నాకు దక్కిన గౌరవం మాత్రమే కాదు,నా పై బాధ్యతను మరింత పెంచింది. సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి,అంబేద్కర్ గారి ఆశయాల సాధన కోసం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాను"అని తెలిపారు. ?అనిల్ రావుకు రాష్ట్ర స్థాయి అవార్డు రావడం పట్ల స్థానిక ప్రజలు,మిత్రులు,ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు

## ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు

**వెంకటాపురం,మే 03 (ప్రజాజ్యోతి) :** పేదల సొంతింటి కల నెరవేరాలన్న ఆశయంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పథకంతో ఎంతోమంది నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకొని వాళ్ల సొంతంటి కల నెరవేరడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో మొదటి దశలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన నాలుగు కుటుంబాల లబ్ధిదారులు వాటిని పూర్తి చేసి ఆదివారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాలు చేశారు. సొంతింటి కల నెరవేరిన సందర్భంగా లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రివర్గానికి,ఎమ్మెల్యే వెంకట్రావుకు అభినందనలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,పిఎసిఎస్ మాజీ చైర్మన్ చిడెం మోహన్ రావు,జిల్లా నాయకులు మన్యం సునీల్,దనపనేని వెంకటేశ్వర్లు,పాయం రమణ,మద్దుకూరి ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,యువ నాయకులు బాలసాని వేణు,యూత్ ప్రెసిడెంట్ చిట్టెం సాయికృష్ణ, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సరస్వతి,మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు



కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సుదనపల్లి ఐకేపీ కేంద్రంలో విషాదం

పిడుగుపాటుకు రైతు మృతి.






**కురవి,మే,03,(ప్రజాజ్యోతి),**మహబూబాబాద్ జిల్లా కురవి మండలం సూదనపల్లి గ్రామంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో విషాద ఘటన చోటుచేసుకుంది. పంటను కాపాడేందుకు కేంద్రం వద్దే ఉన్న రైతు వెంకన్న (45)పై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానిక సమాచారం మేరకు,ప్రభుత్వం వద్ల కొనుగోలు ఆలస్యం కావడంతో రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దే నిల్వ చేసుకుని కాపలా కాస్తున్నారు.ఈ క్రమంలో వెంకన్న కూడా తన పంటను రక్షించేందుకు ఐకేపీ సెంటర్ వద్దే ఉండిపోయాడు.ఈ సమయంలో ఆకస్మికంగా కురిసిన భారీ వర్షం, ఉరుములు–మెరుపులతో కూడిన వాతావరణంలో పిడుగు పడటంతో అతను ప్రాణాలు కోల్పోయాడు.మృతుడు వెంకన్న మూగ, చెవిటి దివ్యాంగ రైతు కావడం ఈ ఘటనకు మరింత విషాదాన్ని జోడించింది. కుటుంబానికి అండగా నిలవాల్సిన వ్యక్తి ఇలా అకస్మాత్తుగా మృతి చెందడంతో గ్రామంలో దుఃఖ వాతావరణం నెలకొంది.ఈ ఘటనపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సమయానికి వడ్ల కొనుగోలు చేసి ఉంటే వెంకన్న ఈ ప్రమాదానికి గురయ్యే వాడు కాదని వారు ఆరోపిస్తున్నారు.వెంటనే మృతుడి కుటుంబానికి తగిన పరిహారం ప్రకటించి, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణలో రేపటి నుండి రైతు వారం ఉత్సవాలు

మే 4 నుండి 9 వరకు ప్రత్యేక కార్యక్రమాలు

సంగెం మండల వ్యవసాయధికారి బి.జగదీశ్వర్ వెల్లడి..

**సంగెం,మే03(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మే 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు "రైతు వారం"కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నారని సంగెం మండల వ్యవసాయధికారి బి.జగదీశ్వర్ తెలిపారు.'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా రైతుల సంక్షేమం,వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా ఈ వారం రోజుల పాటు రోజుకో ప్రత్యేక అంశంపై అవగాహన సదస్సులు,కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

**సోమవారం:**
నేల ఆరోగ్య పరిరక్షణ,సమతుల్య ఎరువుల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం వినియోగదారులు కోరుకునే సన్న వరి రకాల సాగుపై అవగాహన.

**మంగళవారం:**
ఉద్యాన పంటల సాగు,ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపుదల మరియు ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రాధాన్యత.

**బుధవారం:**
బ్యాంకుల ద్వారా పంట రుణాలు,సహకార సంఘాలు ఎఫ్.పి.ఓ (ఫీూ)ల ద్వారా సేవలు మరియు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు.

**గురువారం:**
వ్యవసాయ క్షేత్రాలలో సౌర విద్యుత్ కేంద్రాలు (గ్రావీ–ఖఖూఖవీ) వ్యవసాయ యాంత్రికరణలో డ్రోన్ల వినియోగం.

**శుక్రవారం:**
పశుసంవర్ధక,మత్స్య మరియు నీటిపారుదల శాఖల సమన్వయంతో పశుగ్రాసం,వ్యాధుల నియంత్రణ,చెరువుల నిర్వహణ మరియు కాలువల మరమ్మతులు.

**శనివారం:**
నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో చెరువులలో గుర్రపుడెక్క తొలగింపు,సమతుల్య నీటి వినియోగం మరియు కార్యాలయాల పరిశుభ్రత.ప్రగతి పథంలో సకల జనాహితమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించింది.రైతులు ఆధునిక



సాంకేతికతను అందిపుచ్చుకోవాలని,ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని మరియు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.?రాష్ట్రంలోని అన్నదాతలందరూ ఈ 'రైతు వారం' కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని వ్యవసాయ శాఖ అధికారి బి.జగదీశ్వర్ కోరారు

# పెద్ది సుదర్శన్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు చేసిన విమర్శలకు ప్రజలే బుద్ధి చెప్తారు

గోదాములు లేవు.. గోనె సంచులు రావు.. ప్రశ్నిస్తే విమర్శలా?

గోదాముల్లో చోటు లేదు.. పాలకుల్లో తెలివి లేదు!

పెద్దిని విమర్శించే ముందు మీ చేతకానితనం చూసుకోండి

మొక్కజొన్నకే ఇన్ని తిప్పలా.. వరి కోతలు వస్తే రైతుల గతేంటి?

బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్...

**చెన్నారావుపేట మే 3 ( ప్రజా జ్యోతి)** అన్నదాత ఆక్రందన ఒకవైపు...పాలకుల నిర్లక్ష్యం మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న రైతులు కన్నీరు పెడుతుంటే వారి పక్షాన నిలబడిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పై విమర్శలు చేయడం కాంగ్రెస్ నాయకుల నీచ రాజకీయాలకు పరాకాష్ట అని మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్ మండిపడ్డారు.

**పోరాటం రాజకీయం ఎలా అవుతుంది?**
ఈ సందర్భంగా మురళి నాయక్ మాట్లాడుతూ... అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి ఎదురు దాడి చేయడం కాంగ్రెస్ మార్క్ రాజకీయమంటూ.. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం తప్ప అని వారు ప్రశ్నించారు ఎండనక వాన అనక కష్టపడి రైతు పక్షాన నిలబడి వారి సమస్యలపై గొంతెత్తుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పై బురద చల్లడం సిగ్గుచేటని మండిపడ్డారు.
గోదాములు ఖాళీ చేసే తెలివి లేదు.. గోదాములు నిండు.. రైతు కళ్ళు ఎండు!

మండలంలో కొనుగోలు చేసిన మొక్కజొన్నలను స్టాక్ చేయడానికి కనీసం గోదాములు కూడా సిద్ధం చేయలేని అసమర్ధ స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని గోదాముల్లో ఉన్న పాతధాన్యాన్ని ఖాళీ చేయించాలని కనీస ఆలోచన లేక కొనుగోళ్లు నిలిచిపోతున్నాయని, మరోవైపు గోనె సంచుల కొరతతో రైతులు కల్లాల వద్ద నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**నెరవేర్చలేని హామీలు..**
పగ్గాలు చేపట్టి రెండున్నర ఏళ్లు దాటిన ఇప్పటికీ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని వ్యవసాయ కూలీలకు 12 వేలు ప్రకటించిన కాంగ్రెస్ హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. రుణమాఫీ సైతం పూర్తి స్థాయిలో చేయలేదన్నారు. తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత అడ్రస్ లేకుండా పోయిన రైతు ఆత్మహత్యలు.. కాంగ్రెస్ పాలనలో తిరిగి ప్రారంభమయ్యాయని కరెంటు కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు.
ప్రశ్నిస్తేనే పాలకుల్లో కదలిక.. రైతులకు న్యాయం
రైతు కష్టాన్ని చూసి చెల్లించి ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్న పెద్ది సుదర్శన్ రెడ్డి ని విమర్శించే హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. మీ పనులు మీరు సక్రమంగా చేస్తే ఆయన ఎందుకు ప్రశ్నిస్తారు మొక్కజొన్నకే ఈ పరిస్థితి ఉంటే రేపు వరి కోతలు మొదలయ్యాక రైతులను ఇంకెన్ని కష్టాలకు గురిచేస్తారో ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. మీకు అంత పౌరుషం



ఉంటే విమర్శలు మానేసి వెంటనే కేంద్రాల్లో ఉన్న మొక్కజొన్నలు కొనుగోలు చేసి చూపించండి ప్రజలకు న్యాయం జరగాలంటే ప్రశ్నించే గొంతుక ఉండాలని ఆ గొంతు నొక్కాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు.

**ప్రజలంతా ప్రభుత్వ వైఫల్యాన్ని గమనిస్తున్నారు..**
నాడైనా నేడైనా రైతు పక్షాన బిఆర్ఎస్ పోరాడుతుందన్నారు చేతగానితనాన్ని ప్రశ్నించినందుకు విమర్శలకు దిగితే సహించేది లేదన్నారు. ప్రజలంతా ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని వారే బుద్ధి చెప్తారని పేర్కొన్నారు.

## బాల్యమిత్రుడి కుటుంబానికి అండగా స్నేహితులు

పాపయ్యపేటలో రూ. 13 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేత



**చెన్నారావుపేట మే 3 (ప్రజా జ్యోతి)** ఆపదలో ఉన్న మిత్రుడి కుటుంబాన్ని ఆదుకొని తమ ఉదారతను చాటుకున్నారు కొందరు బాల్యమిత్రులు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన గడ్డం రాజు ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజు మృతితో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది.
?విషయం తెలుసుకున్న రాజు చిన్ననాటి మిత్రులు స్పందించారు. చదువుకున్న రోజుల్లో తమతో కలిసి మెలిసి తిరిగిన మిత్రుడు లేడన్న వార్తను జీర్ణించుకోలేకపోయినా, అతని కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. ఆదివారం గ్రామంలో రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం తమ వంతు సహాయంగా రూ. 13 వేల రూపాయల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. మిత్రుని కుటుంబానికి అండగా ఉంటామని మాటిచ్చారు.? ఈ కార్యక్రమంలో సూర రాజు, చెన్నూరు రవి, లింగాల సంతోష్, మూన్య శ్రీను, గుండేబోయిన రాజు, బోడ రాజ్ కుమార్, బిళ్ళ రజనీకర్, చల్లా రవీందర్, మిచ్చ స్వామి, చెన్నూరు స్వామి, బోడ వెంకన్న, ఆలేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా హనుమాన్ భక్తుల నగర సంకీర్తన



**చెన్నారావుపేట మే 03 (ప్రజా జ్యోతి)** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో హనుమాన్ దీక్షాధారుల నగర సంకీర్తన కార్యక్రమం ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని హనుమాన్ భక్తులు, గ్రామస్తులు కలిసి ఈ శోభాయాత్రను అత్యంత వైభవంగా చేపట్టారు.?నగర సంకీర్తన సందర్భంగా జల్లి గ్రామ వీధులన్నీ భక్తిపారవశ్యంతో నిండిపోయాయి. భక్తులు డప్పు చప్పుళ్లు, భజన కీర్తనలతో హనుమాన్ నామస్మరణ చేస్తూ ముందుకు సాగారు. గ్రామ ప్రజలు, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి కొబ్బరికాయలు, పూలదండలు, నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.?ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్షాధారులతో పాటు గ్రామానికి చెందిన ?కాట కుమారస్వామి,?చిలుపూరి వీరస్వామి,?జక్క రవి,?ఇండ్ల సునీల్,?వంగపండ్ల రాజు,?మంచాల భాస్కర్,?నూనె భాస్కర్,శామంతుల మోహన్,?యాట శరత్,?మంద శ్రీకాంత్,కుడిది సాంబయ్య,?వీరితో గ్రామ ప్రజలు, ఆడపడుచులు, భక్తులు పాల్గొని ఈ నగర సంకీర్తనను విజయవంతం చేశారు.

## కుంటపల్లిలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ



**సంగెం,మే 03(ప్రజాజ్యోతి):** మండలంలోని కుంటపల్లి గ్రామంలో భారత మాజీ ఉప ప్రధాని,సమతా మూర్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ నిర్మాణ పనులకు ఆదివారం ఘనంగా శంకుస్థాపన జరిగింది.గ్రామంలోని కుంటపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొని భూమి పూజ నిర్వహించారు.?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..దేశానికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు.స్వాతంత్ర్య సమరయోధుడిగా,అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు.యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని,గ్రామంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు.విగ్రహ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి,ఘనంగా ఆవిష్కరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.?ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు గ్రామస్తులు జున్న దేవేందర్ యాదవ్,జక్క చేరాలు యాదవ్,బందేలా రమేష్ బాబు,చిర్ర ఆనంద్,చిర్ర సునీల్,పుల్ల సతీష్,దళిత సంఘాల నాయకులు గ్రామ పెద్దలు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## హనుమకొండ డీసీసీకి నూతన కార్యవర్గం

96 మంది సభ్యులతో కమిటీకి టీపీసీసీ ఆమోదం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మే 03, (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీని మరింత బలోపేతం చేసే దిశగా డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ప్రతిపాదించిన నూతన కార్యవర్గ జాబితాకు టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధికారిక ఆమోదం తెలిపారు. జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన సమర్థులైన నాయకులతో ఈ జాబితాను రూపొందించి ఏఐసీసీ, టీపీసీసీ అధిష్టానాలకు పంపినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీకి సంబంధించి మొత్తం 96 మంది సభ్యులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. వీరిలో 12 మంది ఉపాధ్యక్షులు, 25 మంది ప్రధాన కార్యదర్శులు, 44 మంది కార్యదర్శులు, 15 మంది కార్యవర్గ సభ్యులు ఉన్నారు.ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం కష్టపడి పనిచేసే నాయకులకు తగిన గుర్తింపు లభించిందన్నారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే నూతన కార్యవర్గ లక్ష్యమని పేర్కొన్నారు. తన ప్రతిపాదనలను ఆమోదించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## దైత అమ్మవారికి అభిషేకం.



**మంగపేట మే 03 ప్రజాజ్యోతి:** మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఏడవ రోజు ప్రత్యేక పూజల అనంతరం దైత అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు, శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల నిర్వాహక పూజారులు అమరవాది మురళీ కృష్ణమాచార్యులు, వారి బృందం, శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర శర్మ, అర్చకులు కారంపూడి పవనకుమారాచార్యులు, యేడునూతల ఈశ్వర చందు శర్మ, ముక్కామల వేంకట నారాయణ శర్మ, అనిపెద్ది రాజీవ్ నాగ శర్మ తదితరుల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఉ,,8గం,,లకు చతుస్థానార్చన, స్నపనం తదితర పూజాకార్యక్రమాలు, సాయంత్రం సా..6గం. నుండి 8గం..వరకు సదస్యం (వేద ఆశీర్వచనం) తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వాహణాధికారి ఎం.వీరాస్వామి, ఉత్సవ కమిటీ చైర్మన్ యర్రంగారి సురేష్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ ల అందజేత



**మహాముత్తారం,మే 3. ప్రజాజ్యోతి** మండలంలోని వజినపల్లి మరియు పోలారం గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్నారు. గత పది రోజుల క్రితం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా అట్టి మొబైల్ ఫోన్ లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కనుగొని బాధితులకు ఫోన్లను రికవరీ చేసి ఆదివారం వారిని పోలీస్ స్టేషన్కు పిలిపించి ఎస్ఐ మహేందర్ అప్పగించారు. మండలంలో ఎవరైనా ఏ కారణం చేతనైనా వారి మొబైల్ ఫోన్ ని కోల్పోయినట్లయితే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లయితే సి ఏ ఆర్ పోర్టల్ ద్వారా అట్టి మొబైల్ ను కనుగొని బాధితులకు అప్పగించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్సై పి మహేందర్ కుమార్ తెలిపారు.

# డివిజన్ స్థాయిలో ప్రజావాణి అమలు

**సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం**
**జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**

**వరంగల్ కలెక్టరేట్, మే 3 (ప్రజాజ్యోతి):** ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ప్రజావాణి" కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ మేరకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రజల వినతులను తక్షణమే పరిష్కరించే లక్ష్యంతో డివిజన్ స్థాయిలో కూడా ప్రజావాణి నిర్వహణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే ప్రతి సోమవారం జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌లో ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు పేర్కొంటూ, ఇకపై రెవెన్యూ డివిజన్ కార్యాలయాలలో ఆర్డీవో ఆధ్వర్యంలో కూడా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని వెల్లడించారు. జిల్లా స్థాయిలో జరిగే ప్రజావాణికి అన్ని శాఖల జిల్లా అధికారులు, డివిజన్ స్థాయిలో జరిగే కార్యక్రమానికి సంబంధిత డివిజన్ అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుండి అందిన ఫిర్యాదులను ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి ప్రతి వినతికి ప్రత్యేక ధృవీకరణ సంఖ్య కేటాయించబడుతుందని తెలిపారు. ఆ ఫిర్యాదులను 30 రోజుల్లోపు పరిష్కరించి, తీసుకున్న చర్యల నివేదికలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. అలాగే ప్రజలు తమ ఫిర్యాదుల స్థితిని ఆన్‌లైన్ ద్వారా తెలుసుకునే సౌకర్యం కల్పించబడుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్‌తో పాటు రెవెన్యూ డివిజన్ కార్యాలయాలలో ప్రత్యేక ప్రజావాణి విభాగాలు ఏర్పాటు చేసి, అధికారులు ప్రజల పట్ల నిబద్ధతతో వ్యవహరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద విజ్ఞప్తి చేశారు.




# క్వారీ తవ్వకాలకు అనుమతులు ఉన్నా అడ్డుకుంటున్నారు

**బిఆర్ఎస్ ప్రభుత్వం అనుమతులు ఇచ్చినా, బిఆర్ఎస్ నాయకులే అడ్డుకుంటున్నారు.**
**బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రామిరెడ్డి దౌర్జన్యం**
**యంత్రాలు ధ్వంసం, చంపేందుకు కుట్ర**
**దళితుడిని అనే నాపై కుట్ర చేస్తున్నారు.**
**క్వారీ యజమాని నల్లమారి మొగిలి ఆవేదన**



**పాలకుర్తి, మే 03/ ప్రజా జ్యోతి /** క్వారీకి అను మతులు ఉన్నా బిఆర్ఎస్ పార్టీ నాయ కులు అడ్డుకుంటున్నారని క్వారీ యజమాని నల్లమారి మొగిలి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో నల్లమారి రమేష్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో క్వారీ నిర్వహణ కు ప్రభుత్వం అనుమతి ప్రతులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మొగిలి, రమేష్ లు మాట్లాడుతూ దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామరెవెన్యూ శివారులో గల 37 సర్వే నంబర్ లోగల 85 ఎక రాల భూమిలో రోహిత్ పాల్ మినరల్స్ క్వారీ తవ్వకాల కోసం 12 ఎకరాల భూమిని 2022 అక్టోబర్ 7న అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం తో పనులు ప్రారంభించా మని తెలిపారు. 2022 అక్టోబర్ 19న క్వారీ పనులను వారు అడ్డు కున్నారని, క్వారీ పనుల ను అడ్డుకోవడంతో పునరుద్ధరించేందుకు కోర్టును ఆశ్రయించడంతో 20 సంవత్సరాల వరకు అడ్డుకోరాదని కోర్టు ఆదే శాలు జారీ చేయడంతో పనులను ప్రారంభించా మని అన్నారు. క్వారీ పనులు ప్రారంభించడం తో ఈనెల 2నదేవరపుల మండలానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకు డు పల్లా సుందర్ రామిరెడ్డి 50 మంది అనుచరులతో క్వారీపై దాడి చేసి క్వారీకి ఉప యోగించే యంత్రాలను ధ్వంసం చేశారని, క్వారీలో పనిచేసే వ్యక్తులను చంపేందుకు కుట్రలు చేశారని, అందు బాటులో ఉంటే తనను చంపడానికి సిద్ధపడ్డారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అనుమతులు ఇచ్చినప్పటికీ బిఆర్ఎస్ నాయకులే అడ్డుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుడికి ప్రభుత్వం క్వారీ పనులకు అనుమతులు ఇచ్చిందని అక్కసుతో అడ్డుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్వారీ పనులకు ఉపయోగించే 240 సామర్థ్యం గల ఇటాచిని, సీసీ కెమెరాలను ధ్వంసం చేశారని వివరించారు. అన్ని రకాల అనుమతు లు ఉన్నా క్వారీ పనుల ను అడ్డుకోవడంతో కోట్ల రూపాయలు నష్టపోయా మని, అద్దెకు తీసుకు వచ్చిన యంత్రాలకు అద్దె డబ్బులు చెల్లించాల్సి వస్తుందని అన్నారు. క్వారీ పనులను అడ్డుకో కుండా సజావుగా సాగేం దుకు ప్రభుత్వం సహ కరించాలని తెలిపారు. క్వారీ పనులు ప్రారం భించకుండా అడ్డుకుంటే న్యాయం కోసం కోర్టును ఆశ్రయిస్తామనితెలిపారు.

# ప్రతిభకు నీరాజనం ఆదర్శప్రాయులకు ఘన సన్మానం

**దళిత రత్న శ్రీనివాస్ తెలుగు ఉపాధ్యాయుడు కరుణాకర్ కు అభినందనల వెలువ**
**పాత ముగ్ధుంపురం మిన్నంటిన ఉత్సాహం**



**చెన్నారావుపేట మే 3 (ప్రజా జ్యోతి)** మట్టిలో పుట్టిన మాణిక్యాలను పాత ముగ్ధుంపురం గ్రామస్తులు గుండెలకు హత్తుకున్నారు. తమ సేవాగుణంతో, విద్యా ప్రతిభతో గ్రామానికీ రాష్ట్ర స్థాయిలో కీర్తి ప్రతిష్ఠలు తెచ్చినా ఆదర్శమూర్తులకు యువజ్యోతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నీరజనాలు పలికారు. ఆదివారం నిర్వహించిన భవ్య అభినందన సభ గ్రామ చరిత్రలో మైలురాయిల నిలిచిపోయింది. అణగారిన వర్గాల ఆశాజ్యోతి గా నిరంతర ప్రజా సేవకుడిగా గుర్తింపు పొంది ఇటీవల అత్యున్నత దళితరత్న పురస్కారాన్ని అందుకున్న దబ్బేట శ్రీనివాస్ ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు ఆయన సాధించిన విజయం కేవలం వ్యక్తిగతమైనది కాదని అది పాత ముగ్ధుంపురానికే గర్వకారణమని కొనియాడారు. విద్యా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని ఆంధ్రప్రదేశ్ శాసనబాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు గారి చేతుల మీదుగా అవార్డు అందుకున్న తెలుగు ఎంఏబీఈడీ ఉపాధ్యాయుడు కరుణాకర్ ను ప్రత్యేకంగా సత్కరించారు. అక్షరమే ఆయుధంగా యువతను తీర్చిదిద్దుతున్న కరుణాకర్ సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా యువజ్యోతి యూత్ సభ్యులు మాట్లాడుతూ అవార్డులు ఆచివర్లకు అలంకారాలు మాత్రమే కాదు అవి భావితరాలకు దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు అంబేద్కర్ జ్యోతిరావు పూలే వంటి మహనీయుల బాటలో నడుస్తూ గ్రామంలోని వ్యక్తులను మేధావులు గా తయారు చేయడమే తమ లక్ష్యమని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ననుమాస కరుణాకర్, ఉప సర్పంచ్ అలువాల శ్రీనివాస్,సర్పంచ్ ననుమాస కరుణాకర్ వార్డు మెంబర్ జన్ను రమేష్, మాజీ ఉపసర్పంచ్ మేకల సదానందం, యువ జ్యోతి యూత్ అధ్యక్షుడు చెరిపల్లి రాజు,ఉపాధ్యక్షుడు సుంకరి రాజు, గుర్రం స్వామి, జన్ను రమేష్, సుంకర సురేష్ ,సుంకరి రాజు,తదిరులు పాల్గొన్నారు

# సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**హాజరైన పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో సేవా లాల్ మహారాజ్ ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి సంబంధించి భూమి పూజ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ,గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు,ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, కమిటీ గౌరవ అధ్యక్షుడు పోరిక గోవింద్ నాయక్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..బంజారా సమాజానికి సేవాలాల్ మహా రాజ్ ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాధాన్యం కలిగిన దైవమని, ఆలయ నిర్మాణం ద్వారా భక్తులకు మరిన్ని సౌకర్యాలు కలుగుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల ఆధ్యాత్మిక,సామాజిక అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, మున్సిపల్ చైర్‌పర్సన్ చింత నిప్పుల చంద్రకళ బిక్షపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,జయాకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆలోత్ దేవ్ సింగ్,కౌన్సిలర్లు,సర్పంచులు, కమిటీసభ్యులు,కులపెద్దలు, యువకులు,ప్రభుత్వ ఉద్యోగులు,కమిటీ అధ్యక్షుడు -- బానోత్ రవి చందర్,గౌరవ అధ్యక్షుడు -- పోరిక గోవింద్ నాయక్,ఉపాధ్యక్షులు -- భూక్య రాజు నాయక్,పోరిక రాజునాయక్, ముఖ్యసమన్వయ కర్త & ఆడిటర్ -- పోరిక మోహన్ లాల్,కార్యదర్శి -- అంగోత్ రాజు,ప్రధాన కార్యదర్శి -- పోరిక రాహుల్ నాయక్, ప్రచార కార్యదర్శి -- భూక్య విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహాలకు హాజరైన మంత్రి సీతక్క

**వెంకటాపురం,మే 03 (ప్రజాజ్యోతి)** :ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివారం జరిగిన రెండు వివాహాలకు మంత్రి సీతక్క హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.మంత్రికి సన్నాయి మేళాలతో పెళ్లి బృందం ఘనంగా స్వాగతం పలికారు.మండల కేంద్రంలో జరిగిన అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు పీర్ల కృష్ణ బాబు స్వగృహంలో జరిగిన వివాహానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు,ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణతో కలిసి హాజరైన మంత్రి అనంతరం చొక్కాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం రమణ ఇంట్లో జరిగిన వివాహానికి కూడా హాజరై నూతన జంటను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిడెం మోహన్ రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,యువ నాయకులు బాలసాని వేణు,పార్టీ జిల్లా,మండల



## ఘనంగా నగర సంకీర్తన వేడుకలు



**ములుగు మే 3 (ప్రజా జ్యోతి):** ములుగు మండలం జంగాలపల్లి క్రాస్ రోడ్డు లో నగర సంకీర్తన వేడుకలు శనివారం జంగాలపల్లి క్రాస్ రోడ్డు హనుమాన్ భక్తులు ఘనంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం ఇంచర్ల సమీపంలోని రామస్వామి గుట్ట వద్ద ఉన్న హనుమాన్ ఆలయంలో పురోహితులు వివేకానంద స్వామి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించి నగర సంకీర్తన ప్రారంభించారు. ప్రధాన వీధుల్లో భజన చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలాధారణ భక్తులు , పిట్టల మహేందర్, వెంకన్న, కంచర్ల రాజు, కోటూరి రమేష్ బాలాజీ ప్రశాంత్, తిరుపతి, రాజేష్, బిట్టు,మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## హనుమాన్ దేవాలయ పునః నిర్మాణానికి అంకురార్పణ

**స్వామివారికి పంచామృత అభిషేకం, హోమం**
**శాస్త్రోక్తంగా క్రతువులు నిర్వహించిన వేద పండితులు**



**గణపురం ప్రజాజ్యోతి మే 03** గణప సముద్రం సరస్సు కట్టపై కొలువైన శ్రీ దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయ పునః నిర్మాణ పనులకు ఆదివారం అంకురార్పణ జరిగింది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా అందులో భాగంగా స్వామివారి మూలవిరాట్ తరలింపుకు వేద పండితులు శ్రీమాన్ గోవర్ధన వేణు గోపాలచార్యులు, గోవర్ధన లక్ష్మణ చారి, నమిలిగొండ రామకృష్ణ చారి, సముద్రాల శ్రీధరా చారి రాఘవాచారి ల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం ఆలయ ప్రాంగణంలో హోమం, న్యాసము, భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, రంగు విశ్వేశ్వర్ శైలజ దంపతులు ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టాక్సీ డ్రైవర్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ షబ్బీర్



**కొడకండ్ల, మే 03 (ప్రజాజ్యోతి) :** ఐ.ఎన్.టి.యు.సి టాక్సీ డ్రైవర్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎండి. షబ్బీర్ ఎన్నికయ్యారు. ఆల్ ఇండియా ఐ.ఎన్.టి.యు.సి గౌరవ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఆదేశాల మేరకు సత్యజిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. కొడకండ్ల కు చెందిన ఎం.డి. షబ్బీర్ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి గత కొన్ని సంవత్సరాలుగా ఐఎన్టీయూసీలో కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ మట్లాడుతూ తనను గుర్తించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు, సహకరించిన ఆర్.డి చంద్రశేఖర్, నాగన్న గౌడ్, మల్లేష్ గౌడ్ లకు తన మీద నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు కమిటి పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## నష్టపరిహారం డబ్బుల వివాదం

**యువకుడిపై కత్తితో హత్యాయత్నం**
**నిందితుడి అరెస్ట్**



**గీసుగొండ, మే 3 (ప్రజాజ్యోతి):** గ్రీన్ ఫీల్డ్ హైవే భూమి నష్టపరిహారం డబ్బుల వివాదం నేపథ్యంలో యువకుడిపై కత్తితో దాడి చేసిన ఘటన గీసుగొండ మండలంలో కలకలం రేపింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఆటో డ్రైవర్ సదానందాన్ని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఆదివారం గీసుగొండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆస్తి విషయంలో అడ్డుగా వస్తున్నాడనే భావనతో సదానందం, బాధిత యువకుడు అఖిల్‌పై కక్ష పెంచుకున్నాడు. ముందుగా అఖిల్ తల్లికి మాయమాటలు చెప్పి కుటుంబంలో విభేదాలు సృష్టించే ప్రయత్నం చేశాడు. అనంతరం పక్కా ప్రణాళికతో అతనిపై దాడి చేయాలని కుట్ర పన్నాడు. ఈ క్రమంలో స్నేహితుడి పెళ్లి ఊరేగింపులో పాల్గొన్న అఖిల్‌పై సదానందం కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు. అయితే అఖిల్ చేయి అడ్డుపెట్టడంతో తీవ్ర గాయాలపాలైనా ప్రాణాపాయం తృటిలో తప్పింది. బాధితుడి భార్యతో సాన్నిహిత్యం పెంచుకుని కుటుంబ ఆస్తిలో కొడుకు వాటా కాజేయాలనే ఉద్దేశంతోనే ఈ దాడికి పాల్పడ్డట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు సదానందాన్ని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. అతనిపై రౌడీషీట్ కూడా త్వరలోనే ఓపెన్ చేయనున్నట్లు గీసుగొండ సీఐ విశ్వేశ్వర్ తెలిపారు.

## ప్రమాదవశాత్తు మొక్కజొన్న చేనులో చెలరేగిన మంటలు,



శాయంపేట మే 3 ప్రజా జ్యోతి : మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామ శివారు సమీపంలో ఆదివారం గాలి బీభత్సానికి విద్యుత్ తీగలు ఒకదానికి ఒకటి తాకి ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ ఏర్పడి మొక్కజొన్న చేనులలో ఉన్న సొప్పకు మంటలు అంటుకొని చెలరేగాయి. ఒక్కసారిగా ఎగిసిపడిన మంటలు గాలికి వేగంగా వ్యాపించి పంట చేలను వ్యాపించాయి, కొంత మంది రైతులు ఈ ప్రాంతంలోని చేనులలో పంట ఇంకా కోతకు రాకపోవడంతో రైతులు భయాందోళనకు గురైయ్యారు. స్థానిక రైతులు, గ్రామస్థులు కలిసి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికి గాలివేగం కారణంగా మంటలు అదుపులోకి తీసుకురాలేకపోయారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట అగ్నికి ఆహుతి అయితే తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో సిబ్బంది ఫైర్ ఇంజన్ తో వచ్చినప్పటికీ పంట పొలాల్లోకి ఫైరింజన్ పోకపోవడంతో సిబ్బంది రైతులు చెట్ల కొమ్మలతో మంటలను ఆర్పేశారు. ప్రస్తుతానికి ఎలాంటి పంట నష్టం జరగలేదని రైతులు తెలిపారు.

# జనగామ జిల్లాలో ఘనంగా రైతు వారోత్సవాలు నిర్వహించాలి

రైతులకు శాస్త్రీయ వ్యవసాయం, ఆధునిక సాంకేతికత, ప్రభుత్వ పథకాలపై సమగ్ర అవగాహన కల్పించడమే లక్ష్యం

జిల్లా వ్యవసాయ అధికారి : అంబికా సోని

**జనగామ జిల్లా ప్రతినిధి, మే 03 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రోత్సాహం మరియు రైతులను ఆర్థికంగా మరింత బలోపేతం చేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "రైతు వారోత్సవాలు--2026" కార్యక్రమాన్ని జనగామ జిల్లాలో మే 04 నుండి మే 09 వరకు అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు, రైతు వేదికలు, క్లస్టర్ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా, ప్రజాభిమానాన్ని పొందేలా నిర్వహించాలని జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని సంబంధిత శాఖల అధికారులను కోరారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని మాట్లాడుతూ, రైతు దేశానికి వెన్నెముక అని, రైతు అభివృద్ధే గ్రామీణాభివృద్ధికి, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఉత్పత్తి వ్యయాల పెరుగుదల, మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు శాస్త్రీయ పద్ధతులు అవలంబించడం అత్యవసరమని తెలిపారు. అందుకోసం రైతు వారోత్సవాల ద్వారా ప్రతి రైతుకు నేరుగా చేరుకుని, క్షేత్రస్థాయిలో సమగ్ర అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో ఒక్క రైతు కూడా మిగలకుండా కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, రైతు వేదికలను కేంద్రబిందువుగా చేసుకుని రైతులతో ముఖాముఖి సమావేశాలు, క్షేత్ర ప్రదర్శనలు, సాంకేతిక సదస్సులు, ప్రత్యక్ష శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, మత్స్య, సహకార, మార్కెటింగ్, విద్యుత్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో సంయుక్తంగా కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి మండలంలో ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి గ్రామాల వారీగా షెడ్యూల్ రూపొందించాలన్నారు. మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు గ్రామ స్థాయిలో రైతులను వ్యక్తిగతంగా ఆహ్వానించాలని, రైతు వేదికలు, గ్రామ సచివాలయాలు, పంచాయతీ భవనాలు, పాఠశాల ప్రాంగణాలలో కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి రోజు నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు, నివేదికలు జిల్లా కంట్రోల్ రూమ్‌కు పంపించాలన్నారు. మహిళా రైతులు, యువ రైతులు, కౌలు రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులకు ప్రత్యేక సెషన్లు ఏర్పాటు చేయాలని, ప్రగతిశీల రైతులను గుర్తించి వారి అనుభవాలను ఇతర రైతులతో పంచుకునేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పథకాల అర్హులైన రైతులను అక్కడికక్కడే గుర్తించి నమోదు చేయాలన్నారు. రైతుల సమస్యలను స్వీకరించి సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాలు, మహిళా సంఘాలు, యువ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు రైతు సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని "రైతు వారోత్సవాలు--2026" విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని పిలుపునిచ్చారు.

# కొరత లేదంటూనే బ్లాక్?

**కరీంనగర్ :** పశ్చిమాసియా యుద్ధం పేరుతో గ్యాస్ సిలిండర్లపై కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచుతూ ప్రజలపై పెనుభారం మోపుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే మోదీ బాదుడుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏకంగా ప్రతినెలా రూ.50 కోట్ల భారం మోయాల్సి వస్తోంది. ఈ విషయంలో కేంద్రం చెబుతున్న మాటలకు, పెంచుతున్న ధరలకు ఏమాత్రం పొంతన ఉండడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గృహావసరాల సిలిండర్లపై ఇటీవల పెంచిన ధరలతో ఇప్పటికే నెలకు దాదాపు రూ.10 కోట్ల భారం మోస్తుండగా, తాజాగా పెరిగిన కమర్షియల్ సిలిండర్ ధరలు వ్యాపారులకు శరాఘాతంగా మారాయి. కేవలం ఐదు నెలల్లో ఆరు సార్లు పెరగడం ఒక ఎత్తయితే.. 2025 డిసెంబర్‌తో పోల్చి చూస్తే కమర్షియల్ సిలిండర్ ధర అమాంతం రూ.1513 పెరిగింది. ఈ పెంపు వల్ల ఇక నుంచి ప్రతినెలా దాదాపు రూ.40 కోట్ల అదనపు భారం వ్యాపార రంగాలపై పడనున్నది. ఈ భారాన్ని తిరిగి ప్రజలపై వేయడానికి ఆయా హోటళ్లు రెస్టారెంట్లు సిద్ధమవుతున్నాయి. ఇదిలా ఉండగా.. త్వరలోనే డొమెస్టిక్ ధరలు కూడా భారీగా పెరుగుతాయన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. పశ్చిమాసియా యుద్ధం పేరుతో గత మార్చిలో గృహావసరాలకు వినియోగించే సిలిండర్‌పై రూ.60 పెంచిన విషయం తెలిసిందే. అయితే, ఆ తదుపరి కూడా మరోసారి డొమెస్టిక్ సిలిండర్ల ధరలు పెంచే దిశగా కేంద్రం ప్రయత్నాలు ప్రారంభించినట్లుగా వార్తలు వచ్చాయి. అయితే.. ఐదు రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పెంచకుండా ఆపినట్టు తెలుస్తోంది. డొమెస్టిక్ సిలిండర్లపై గ్యాస్ ధరలు పెంచబోమంటూ కేంద్రం ప్రకటనలు ఇస్తున్నా నమ్మశక్యంగా లేవన్న విమర్శలు వస్తున్నాయి. గత మార్చిలో రూ.60 పెంపునకు ముందు కూడా ఇదే విషయం చెప్పింది. కానీ, రాత్రికి రాత్రే అమాంతంగా పెంచింది. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం ఉన్న గణాంకాల ప్రకారం 10,87,360 కనెక్షన్లు ఉన్నాయి. గృహ వినియోగానికి 14.2 కిలోల సిలిండర్ ధర రూ.925 ఉండగా పెంచిన రూ.60తో కలిపి చూస్తే ఆ ధర రూ.985కి చేరింది. నెలకు ఒక సిలిండర్ చొప్పున బుక్ చేసుకున్నా.. పెరిగిన ధరల ప్రకారం ప్రజలపై నెలకు దాదాపు రూ.9 కోట్ల నుంచి రూ.10 కోట్ల భారం పడుతుంది. అయితే, ఇది ఇక్కడితో ఆగే పరిస్థితి లేదని నిపుణులు పేర్కొంటున్నారు. పశ్చిమాసియా యుద్ధం పూర్తిగా సమసిపోలేదని, అది ఏ రూపంలో అయినా ఉండొచ్చన్న వార్తలు వస్తున్నాయి. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లోనూ ఎన్నికలు పూర్తయ్యాయి. వాటి ఫలితాలు ఈనెల 4న వెలువడనున్నాయి. ఫలితాలు ఎలా ఉన్నా.. ఆ తదుపరి డొమెస్టిక్ రేట్లు పెరుగుతాయన్న చర్చే ప్రస్తుతం జరుగుతోంది.

**కమర్షియల్‌పై నెలకు రూ.40 కోట్ల భారం**

ఇప్పుడు కమర్షియల్ సిలిండర్ పేరు చెబితే.. వ్యాపారులు బెదిరిపోతున్నారు. ఇంత రేట్లు పెరిగినా సజావుగా లభ్యం కావడం లేదు. అంతా బ్లాక్‌మార్కెట్‌కు తరలుతున్నాయి.



పెరిగిన భారమే భరించలేని పరిస్థితుల్లో ఉంటే.. ఇక మళ్లీ బ్లాక్‌లో ఒక్కో సిలిండర్‌పై రూ.వెయ్యి నుంచి రూ.రెండు వేల వరకు అదనపు భారం భరించాల్సి వస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నిజానికి 2025 డిసెంబర్ 1 నాటికి 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర రూ.1801.50గా ఉంది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు కేంద్రం ఆరు సార్లు ఇబ్బడి ముబ్బడిగా ధరలు పెంచింది. 2025 డిసెంబర్‌కు నేటి ధరకు తాజాగా, పెరిగిన రూ.993ను కలుపుకొని మొత్తంగా రూ.1513 పెరగగా, ఒక్కో కమర్షియల్ సిలిండర్ ధర రూ.3,314కు చేరింది. ఉమ్మడి జిల్లాలో 2,62,936 కమర్షియల్ కనెక్షన్లు ఉండగా, తాజాగా ఒక్కో సిలిండర్‌పై పెంచిన భారాన్ని పరిగణలోకి తీసుకొని చూస్తే నెలకు ఒక్కటి బుక్ చేసినా ప్రతినెలా రూ.50 కోట్ల అదనపు భారం పడనుంది. ఈ వ్యవస్థ ఇక్కడితో ఆగడం లేదు. ఇంత పెద్ద మొత్తంలో ధరలు పెంచినా.. డిమాండ్ మేరకు కమర్షియల్ సిలిండర్లు సరఫరా కావడం లేదు. కారణం ఏమిటంటే.. బ్లాక్‌కు తరలుతున్నాయి. అక్కడ ఉన్న ధరపై అదనంగా రూ.వెయ్యి నుంచి రూ.రెండు వేల వరకు చెల్లిస్తేనే లభ్యమవుతున్నాయి. ప్రభుత్వం అధికారికంగా పెంచిన రేట్లు ఒకవైపు.. బ్లాక్ మార్కెట్‌లో దోచుకుంటున్నతీరు మరోవైపు కలిపి ప్రస్తుతం వ్యాపార రంగాలకు తీవ్ర ఇబ్బందులను సృష్టిస్తోంది. గత జనవరి నుంచి ఏప్రిల్ చివరి వరకు రూ.200 నుంచి రూ.300 వరకు పెంచుతూ వచ్చిన కేంద్రం మే 1న మాత్రం ఏకంగా ఒక్కో సిలిండర్‌పై రూ.993 పెంచడం పెద్ద గుది బండగా మారింది. పెరుగుతున్న కమర్షియల్ ధరలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే పలు రకాల ఫుడ్‌ఐటమ్స్‌పై ధరలు పెంచిన రెస్టారెంట్లు, హోటల్ నిర్వాహకులు ఇప్పుడు మరింత పెంచే దిశగా చూస్తున్నారు. ధరలు పెంచకుండా భారాన్నిమోసే పరిస్థితి తమకు లేదంటున్నారు. ప్రధానంగా చిరు వ్యాపారులపై ఈ ప్రభావం తీవ్రంగా ఉండే పరిస్థితి కనిపిస్తోంది.

**పొంతన లేని మాటలు**

పశ్చిమాసియా యుద్ధ ప్రభావం మనపై పడకుండా చూసుకుంటున్నామని, గ్యాస్, పెట్రోలు ఉత్పత్తులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని మోదీ సర్కారు పదే పదే చెబుతూ వచ్చింది. కానీ, ఆచరణలో చూస్తే మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే గృహావసరాలకు సంబంధించిన ఒక్కో సిలిండర్‌పై రూ.60 పెంచిన కేంద్రం మరింత పెంచే దిశగా ఆలోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. రూ.60 పెరిగిన తర్వాత కూడా గ్యాస్ సరఫరాపై ఆంక్షలు మాత్రం తొలగలేదు. డిమాండ్ మేరకు సరఫరా కావడం లేదు. ఒకవైపు కొరత లేదంటూ చెపుతూనే మరోవైపు ఆంక్షలు కొనసాగిస్తున్న తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇక కమర్షియల్ సిలిండర్ విషయంలో మాత్రం వ్యాపార వర్గాలకు కేంద్రం షాక్‌ల మీద షాక్‌లు ఇస్తోంది. రెస్టారెంట్లు, హోటళ్లలో రేట్లు పెంచితే తద్వారా విక్రయాలు తగ్గుతాయని, వచ్చే వినియోగదారుల సంఖ్య తగ్గుతుందని పేర్కొంటున్నారు. పోనీ పెరిగిన ధరలను చూస్తే పెంచక తప్పే పరిస్థితి లేదన్న ఆవేదన వారిలో వ్యక్తమవుతోంది. నిజానికి గ్యాస్ కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెపుతున్న మోదీ సర్కారు.. ధరలు పెంచుతూ పోవడం వల్ల ఈ భారం తిరిగి ప్రజలపైనే పడుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# కాంగ్రెస్ మోసాన్ని బయటపెట్టడానికే బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సు

**వరంగల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్నందుకు నిరసనగా ఈనెల 6న రైతు సంగ్రామ సదస్సు ను నిర్వహిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ వెల్లడించారు. హనుమకొండలోని హంటర్ రోడ్‌లో నిర్వహించనున్న రైతు సంగ్రామ సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆదివారం వరంగల్ ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2022 మే 6న వరంగల్‌లో పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ పేరుతో రైతులకు హామీలు ఇచ్చారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఒక బాధ్యత కలిగిన ప్రతిపక్ష పార్టీగా, కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ మోసాన్ని బయటపెట్టడానికే నిర్వహిస్తున్న వరంగల్ రైతు సంగ్రామ సదస్సును విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని వెల్లడించారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ప్రతి గ్రామం నుంచి రైతు ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.



## అకాల వర్షంతో తీవ్ర నష్టం

-మొదటిపేజీ తరువాయి

నర్సింహులపేట మండల కేంద్రంతోపాటు పెద్దనాగారం, గోపతండా, పెద్దనాగారం స్టేజీ, వస్రంతండా, జగ్గుతండా, పెద్దనాగారం స్టేజీ, రామన్నగూడెం,కొమ్ములవంచ, ముంగిమడుగు, జయపురం గ్రామాల్లో, దంతాలపల్లి, చిన్నగూడూరు మండలాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. వరంగల్ జిల్లా నెక్కొండలో గాలివానకు సుమారు 80వేల బస్తాల మక్కలు వర్షార్పణమయ్యాయి. కురవి మండలం సుదనపల్లి గ్రామానికి చెందిన నీలం వెంకన్న(40) పిడుగుపాటుతో మృతి చెందాడు. కొనుగోలు కేంద్రంలో కాంటాలు వేస్తున్న వెంకన్నపై ఒక్కసారిగా పిడుగుపడగా, కుప్పకూలిపోయాడు. కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామంలో పిడుగుపాటుకు మూడు కాడెద్లు, నర్సింహులపేట మండలం కౌసల్యదేవిపల్లి గ్రామంలో ఏర్పుల వెంకన్నకు చెందిన రెండు మేకలు పిడుగుపాటుకు మృతిచెందాయి.

**అన్నదాతకు సాయం..**

నర్సింహులపేట: అకాల వర్షం.. గాలి దుమారం నర్సింహులపేటలోని మక్కల కొనుగోలు కేంద్రంలో రైతులను ఆగమాగం చేశాయి. టార్పాలిన్లు లేచిపోయి తడుస్తున్న మక్కలను కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతుండగా, అక్కడే వివాహ వేడుకకు హాజరైన కొందరు యువకులు చలించిపోయారు. రైతులకు సాయం చేశారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో పెండ్లికి వచ్చిన గూడూరు మండలం ఏపూరికి చెందిన పదిమంది యువకులు వానలో తడుస్తూ రైతుల మక్కలను కుప్పలుగా పోసి టార్పాలిన్లు కప్పారు. యువకులు చేసిన సాయానికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## వరంగల్ డిక్లరేషన్ మోసం

-మొదటిపేజీ తరువాయి

ఏ ఒకటీ అమలు చేయలేదని ధ్వజమెత్తారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం వ్యవసాయాన్ని పండుగ చేసి దేశంలోనే తెలంగాణను కేసీఆర్ ఆదర్శంగా నిలిపారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు వేదికలు నిరుపయోగంగా మారాయన్నారు. రైతు భరోసాను ఎగ్గొట్టారని, బోనస్‌ను పక్కన పెడితే పండిన పంటను కూడా కాంగ్రెస్ సర్కార్ కొనుగోలు చేయడం లేదన్నారు. దగాపడ్డ తెలంగాణ రైతులకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందన్నారు. సదస్సు నిర్వహిస్తామంటే అనుమతి ఇవ్వని ప్రభుత్వం ఏ చేసిందని రైతు మేళాను పోటీగా ఏర్పాటు చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజలను డైవర్ట్ చేసేందుకు కాంగ్రెస్ రాజకీయం చేస్తున్నదని ఆరోపించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వాటిని గుర్తు చేసేందుకే రాహుల్ గాంధీ డిక్లరేషన్ ప్రకటించిన వరంగల్‌లో సదుస్సు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ సదస్సుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లా నుంచి రైతు సదస్సుకు మంచి స్పందన వస్తున్నదని, పెద్ద ఎత్తున ప్రతినిధులు హాజరు కానున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్లు మర్రి యాదవరెడ్డి, కే వాసుదేవరెడ్డి, మెట్టు శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షురాలు ఎల్లావుల లలితాయాదవ్, నాయకులు పులి రజినీకాంత్, పోలపల్లి రామ్మూర్తి, హరి రమాదేవి, విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, రాకేశ్‌యాదవ్, శరత్, వీరు తదితరులు పాల్గొన్నారు.

**నేడు ఎనుమాముల మార్కెట్‌కు బీఆర్ఎస్ బృందం**

కాశీబుగ్గ, మే 3 : వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని మక్కల యార్డును సోమవారం బీఆర్ఎస్ బృందం సందర్శించనుంది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో పాటు ఉమ్మడి జిల్లాలోని మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కొనుగోళ్ల తీరు, రైతులు పడుతున్న ఇబ్బందులు, దక్కుతున్న మద్దతు ధరను పరిశీలించనున్నారు.

## నిందితులను పట్టుకుంటాం.. కరీంనగర్ సీపీ వెల్లడి

కరీంనగర్ పీఎంజే జ్యువెలరీ షాపులో దోపిడీ కేసు వివరాలను కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మీడియాకు వెల్లడించారు. ఐదుగురు తుపాకులతో ప్రవేశించారని తెలిపారు. బంగారం కొనుగోలు చేస్తున్నట్లు ప్రవర్తించి తుపాకులతో బెదిరించారని పేర్కొన్నారు. వారిలో నలుగురు నాలుగు రౌండ్లు ఫైరింగ్ చేశారని చెప్పారు. ఈ ఘటనలో నలుగురు సిబ్బంది గాయపడ్డారని అన్నారు. దోపిడీ తర్వాత వెపన్స్‌ను వారి వెంటనే తీసుకెళ్లారని వివరించారు. ఈ దోపిడీకి సంబంధించి సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నామని సీపీ తెలిపారు. నిందితులను కచ్చితంగా పట్టుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. నిందితుల కోసం విస్తృతంగా గాలిస్తున్నామని చెప్పారు. మరోవైపు ఈ ఘటనపై మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తీవ్రంగా మండిపడ్డారు. 24 గంటల్లోగా నిందితులను పట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కాల్పుల ఘటన ప్రభుత్వ వైఫల్యమే అని ఆరోపించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని అన్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 10.45 గంటల ప్రాంతంలో జ్యోతినగర్‌లోని పీఎంజే జ్యువెలరీ సిబ్బంది షాపు తెరిచి లాకర్ల నుంచి డిస్‌ప్లేలో నగలు పెడుతున్నారు. ఆ సమయంలో రెండు బైక్‌లపై ఐదుగురు దుండగులు షాపులోకి ప్రవేశించారు. తుపాకులు చూపించి నగలు ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించారు. వారిని సిబ్బంది అడ్డుకునేందుకు ప్రయత్నించగా.. వారిపై 7-8 రౌండల్ కాల్పులు జరిపారు. అనంతరం పెద్ద బ్యాగ్‌లో బంగారు నగలను తీసుకుని పరారయ్యారు. ఈ కాల్పుల్లో నలుగురు గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. జ్యువెలరీ షాపులో దోపిడీ గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించారు. ఘటనాస్థలిలో కొన్ని బుల్లెట్ షెల్స్, తుపాకీ మ్యాగజైన్ స్వాధీనం చేసుకున్నారు.

## మరణంలోనూ వీడని ప్రేమ బంధం..!

మల్లాపూర్ మే 3: వయసు నిండిన ఓ యువతి, యువకుడి ప్రేమ బంధం చివరికి మరణంలో సైతం వీడలేదు. గత కొంతకాలంగా ఒకరినొకరు ప్రేమించుకుని చివరికి పెద్దలను సైతం ఒప్పించి కొద్ది రోజుల్లో పెళ్లి పీటలు ఎక్కాల్సిన కాబోయే దంపతుల జంట ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలో చోటుచేసుకుంది. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం పాతదామరాజపల్లి గ్రామానికి చెందిన మక్కల సాయికుమార్ (21) అనే యువకుడు సిరిపూర్ గ్రామానికి చెందిన ఓల్లెపు శృతి (19) ఇద్దరు గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. పెండ్లి విషయంలో కుటుంబ సభ్యులను ఒప్పించినప్పటికీ ఏమాత్రం ఫలితం లేక పోయింది. ఇక్కడి పరిస్థితులు అనుకూలించగా జీవనోపాధి నిమిత్తం సాయికుమార్ గత 8 నెలల క్రితం గల్ఫ్ దేశమైన బెహరాన్ కి వెళ్లి కార్మికుడిగా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. తాను అక్కడే ఉండగా ఇక్కడున్న పెద్దలతో మాట్లాడి అందరిని ఒప్పించి రెండు నెలల క్రితం ఎంగేజ్మెంట్ చేసుకున్నాడు. గల్ఫ్ దేశంలో అక్కడి కంపెనీ యాజమాన్యం ఒత్తిడి భరింపలేక మే 1న గదిలోని ఉరేసుకొని ఆత్మ చేసుకుని మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న శృతి ఒకసారిగా కలత చెంది ఎన్నో అష్ట కష్టాలు పడి పెండ్లి చేసుకుందామన్న నేపథ్యంలో మరణ వార్త విని శోకసముద్రంలోకి మునిగిపోయింది. చేసేదేమీ లేక తీవ్ర మనస్థాపం గురై సిర్పూర్ గ్రామంలోని తన ఇంటి వద్దనే ఉరేసుకొని మరణించింది. ఈ ఆత్మహత్యల సంఘటనలపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పెళ్లి పీటలు ఎక్కాల్సిన కాబోయే నవ దంపతులు ఇద్దరు మృతి చెందడం పట్ల బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తుల రోదనలు మిన్నంటాయి. ఈ సంఘటన మల్లాపూర్ మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## ఇందుర్తి ఎల్లమ్మ ఆలయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పూజలు

**చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో కరీంనగర్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శివకుమార్-ప్రణీత దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని గౌడ సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతపూల నరేందర్, ఉప సర్పంచ్ అనిల్ కుమార్, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి, జర్నలిస్ట్ గుడికందుల దాసు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, గౌడ సంఘ నాయకులు గట్టు రమేష్, బుర్ర స్వామి, ఆకుల శ్రీనివాస్, గట్టు మొగిలి, బుర్ర పరశురాములు, బత్తిని

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-14-38, Yadavanagar, Hanmakonda, Warangal District-506001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35559 Ph.No. 9440231967